ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది. తప్పక చదవండి!

ఉదయం **

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
19—12—1978
ANDHRA PATRIKA
Regd. H/ VJ No 49

సంపుటం : 65
సంచిక : 254
పుట : 6
వెల : 30 పైసలు

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

32145


పంట మార్పిడి యంత్రము
తక్కువఖర్చుతో తక్కువఖర్చుతో మీ అప్పుడు పంటలు వరి, జొన్న, గోధుమ, మొక్కజొన్న మొదలగునవి నూర్చవచ్చును. ఇదేగాక మరెన్నో ఆధునిక పరికరాలను తయారు చేయుచున్నాము. వివరాలకు పోస్ట్-51680, కర్వక్ ఇండస్ట్రీస్, పత్రికానగర్, రాజేంద్రనగర్, హైదరాబాద్

"శ్రీమతి గాంధీని శిక్షించడం రాజకీయంగా తగదు": చవాన్

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : శ్రీమతిగాంధిని శిక్షించే ప్రయత్నాన్ని విరమించవలసిందని, సాక్షుల సమస్య మొత్తాన్ని పున పరిశీలించవలసిందని కాంగ్రెసు నాయకుడు శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రధాన మంత్రికి, అధికారపక్షానికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంలో తమపార్టీ నిర్దిష్టవైఖరి నేమీ స్వీకరించలేదని, తాము కేవలం తమ వ్యక్తిగత అభిప్రాయాన్ని మాత్రమే చెప్తున్నామని ఆయన అన్నారు.

హస్తాన్ని గమనించి ఈ ప్రయత్నాన్ని విరమించవలసిందిగా దేశంపేరిట, పార్లమెంటు పేరిట మీకు విజ్ఞప్తి చేస్తున్నానని ఆయన, జనతా సభ్యులు "వీళ్లేరు వీళ్లేరు" అనేకేకల మధ్య విజ్ఞప్తి చేశారు.

అధికారపక్షంలోనే ఈ విషయమై ఘర్షణ ఉన్నదని, ఈ ప్రయత్నం అధికార పక్షానికి ప్రతిపక్షానికి మధ్య ఘర్షణ రేపడం సంభవమని కూడా శ్రీ చవాన్ అన్నారు.

అధికారపక్షం ప్రజాస్వామికంగా పరిపాలన సాగించాలంటే అది సాంఘిక ఆర్థిక విషయాలలో శక్తివంతంగాను, విస్పష్టాత్మకంగాను ఉండాలే బంగారునీతిని అవలంబించాలి రాజకీయ ప్రత్యర్థుల విషయంలో న్యాయంగాను, ఉదారంగాను వ్యవహరించాలని శ్రీ చవాన్ అన్నారు.

తాము ఈ సమస్యలోని సాంకేతిక అంశాలలోకి పోవడంలేదని, దీని రాజకీయ పరిణామాల విషయానికే తాము పరిమితమవుతున్నామని, ప్రధాని తీర్మానానికి తాము రాజకీయ అభ్యంతరాలు మాత్రమే చెపుతున్నామని శ్రీ చవాన్ అన్నారు.

ఈ విషయానికి సంబంధించిన వాస్తవాలపైన ప్రత్యేక న్యాయస్థానం లేదా హైకోర్టు విచారణ జరుపుతున్నది కనుక లోక్‌సభ ఈ విషయాన్ని స్వీకరించడానికి తాము అభ్యంతరం చెబుతున్నామన్నారాయన.

రేపు న్యాయస్థానం పార్లమెంటు అభిప్రాయాలనే అంగీకరిస్తే న్యాయస్థానాన్ని పార్లమెంటు ప్రభావితం చేసిందంటారు. న్యాయస్థానం దానిని అంగీకరించకపోతే పార్లమెంటు కించపడిపోతుంది. పగ సాధింపువైఖరి అవలంబించినట్లు భావింపబడుతుంది అని శ్రీ చవాన్ జనతా సభ్యుల "లేదులేదు" అనే కేకల మధ్య అన్నారు. ఒక వ్యక్తిని ఒకే ఆరోపణపై రెండుసార్లు విచారించడం న్యాయశాస్త్ర ప్రాథమిక సూత్రానికే విరుద్ధం అన్నారు శ్రీ చవాన్.

శ్రీమతిగాంధిపై లోక్‌సభలో హక్కుల తీర్మానం తెలిపినప్పుడు ఆమె ఈ సభ సభ్యురాలు కాదు. ఆమె ప్రజలచే ఎన్నికైంది. ఆమె సభ్యత్వాన్ని తొలగించే నైతికాధికారం మనకు లేదు అన్నారాయన.

ఆమె మళ్లీ పోటీ చేయడాన్ని ఈ సభ నిరోధించజాలదు కనుక, ఆమె మళ్లీ అదేస్థానంలో నుండి ఎన్నికయితే పరిస్థితి ఏమవుతుంది అని ఆయన ప్రశ్నించారు.

ఈ సమస్యపై ఏమి నిర్ణయం చేసినా అది సరియైన వాతావరణంలో జరిగేట్లుగా చూడవలసిందని శ్రీ చవాన్ ప్రధానికి, సభాపతికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ చవాన్ నేటి మధ్యాహ్నం ఆసక్తికరంగా ఈ ప్రకటన చేసినప్పుడు, చకితులైన జనతా సభ్యులు అడ్డుతగిలారు.

మంగళవారం నాడు కూడా చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : శ్రీమతి ఇందిరాగాంధిపై హక్కుల సమస్యగురించి లోక్‌సభ రేపు కూడా రెండు గంటలసేపు చర్చ జరుపుతుంది.

ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ సి. ఎం. స్టీఫెన్ మధ్య జరిగిన ఒక సమావేశంలో చర్చకాల వ్యవధిని పొడిగించే విషయమై అంగీకారం కుదిరినట్లు సభాపతి నేడు చివర్లో ప్రకటించారు.

శ్రీ జర్మలాని ప్రసంగం

రైతన్నకు విరుద్ధంగా మారుతి సంస్థకు రు 50 లక్షల విలువగల విదేశీ సామగ్రి సంపాదించిన విషయంపై లోక్‌సభ సగం వారం సాంతే అధికారం శ్రీమతిగాంధి చర్యవల్ల మన్మాయి పోయిందని నేడు లోక్‌సభలో శ్రీ జర్మలాని వెల్లడించారు

శ్రీమతిగాంధికి శిక్ష విధించే చర్చలో పాల్గొనే అధికారం పొందేందుకు శ్రీ జర్మలాని హక్కుల సంఘం సభ్యత్వానికి రాజీనామా చేశారు.

శ్రీమతిగాంధికి తగిన శిక్ష విధించే విషయంలో చర్చ రేపు మధ్యాహ్నం రెండుగంటలకు సాగుతుంది

నేడే ఈ చర్చపూర్తి కావాలని కోరినప్రధాన మంత్రి, సభాపతిగారిలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సి ఎం. స్టీఫెన్ వ్యక్తం చేసిన కోరికను మన్నించి వ్యవధి పొడిగించడానికి అంగీకరించారు

13 గంటల చర్చ ఎర్పాటు, రేపు కూడా కొనసాగుతుందని సభాపతి ప్రకటించగానే, సభ నుండి నిష్క్రమిస్తూ శ్రీమతి గాంధి జనతా సభ్యులపంక చేయిపూపారు.

తీర్మానం సమిష్టి విజ్ఞతను ప్రతిబింబించదు: శ్రీ సుబ్రహ్మణ్యం

ఈ విషయమై వివిధ పక్షాలు తీసుకున్న వైఖరిని సమీక్షిస్తూ కాంగ్రెసు సభ్యులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇలా అన్నారు కాంగ్రెసు (ఐ) ఎలాంటి చర్య తీసుకోవరాదని భావించింది. తమ (కాంగ్రెసు) పక్షంలో విభిన్నాభిప్రాయాలున్నాయి. ఒక వర్గం చర్య తీసుకోవాలని భావిస్తే మరియొకవర్గం కేవలం మందలింపు చాలునని అభిప్రాయపడుతోంది. సి. పి. ఐ.కూడా మందలింపు చాలనుకుంటుంది. సోషలిస్టు పార్టీకూడా సభగుండి ఆమెను బహిష్కరించడాన్ని వ్యతిరేకిస్తోంది, అన్నాడి. ఎం. కె. ఎలాంటి చర్య తీసుకోవడం లేదు అన్నారు శ్రీ సి. సుబ్రహ్మణ్యం.

ఇక జనతాపార్టీలో కూడా ఆమెకు విధించాల్సిన శిక్షపై ఏకాభిప్రాయంలేదు. ఇట్టి స్థితిలో ఈ తీర్మానం సమిష్టి విజ్ఞతకు ఎలా ప్రాతినిధ్యం వహిస్తోంది ? అని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు

పార్లమెంటరీ సంప్రదాయాల మీద మే, జెన్నింగ్స్ గ్రంథాల నుండి ఉటంకిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం—సభానాయకుని స్థానం ప్రత్యేకమైనదని, ఆయన సభ అభిమతానికి ప్రకటనకర్త అని, సభ అంతటికీ బాధ్యుడనిఅన్నారు

సభానాయకుడు ప్రభుత్వ ప్రతినిధిగాను, పార్టీలోని ఒక వర్గానికి ప్రతినిధిగాను మాట్లాడడానికి వీల్లేదు. శ్రీ మొరార్జీ సభానాయకుడుగా ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తే అది పొరపాటు అభిప్రాయం కల్గిస్తుంది అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం. శ్రీమతిగాంధిని అరెస్టుకు విఫల యత్నం జరిగిన విషయాన్ని, ఆమె విజయం ఎంతగా ఉపఎన్నికలో పోటీ చేసిన విషయాన్ని శ్రీ సుబ్రహ్మణ్యం గుర్తు చేశారు. ఇప్పుడు జనతాపార్టీ హక్కుల సమస్య అవకాశంగా తీసుకొని ఆమెకు జైలుశిక్ష విధించాలని, సభ నుండి బహిష్కరించాలని కోరుతోంది. ఈ

(మిగతా 3 వ పేజీలో)

17వ తేదీన హైదరాబాదు విమానాశ్రయం సమీపాన కూలిపోయిన జెట్ విమానం ముందుభాగం వెనుకభాగం మంటలలో కాలిపోయిన దృశ్యం మరికొన్ని చిత్రాలు 6వ పేజీలో

విమాన ప్రమాదానికి విద్రోహచర్య కారణం కాదు: కేంద్ర మంత్రి

న్యూఢిల్లీ డిసెంబరు 18. హైదరాబాదు విమానాశ్రయంలో నిన్న బోయింగ్‌విమానానికి ప్రమాదం జరగడానికి విద్రోహచర్య కారణం కాదని నేడు లోక్‌సభలో టూరిజం పౌర విమాన యానశాఖ మంత్రి శ్రీ పురుషోత్తమ్ కౌశిక్ చెప్పారు.

ఆ విమానంలో వున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కూడా ఎటువంటి అనుమానాన్ని వ్యక్తం చేయలేదని మంత్రి అన్నారు. విమానప్రమాదానికి ఈ సన్నివేశాలపై నిష్పాక్షికంగానే దర్యాప్తు జరుగుతుందని శ్రీ కౌశిక్ హామీ ఇచ్చారు.

ముఖ్యమంత్రి మడమకు కట్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 18 : ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి సోమవారం పంజగుట్టలోని శస్త్ర చికిత్స ఆసుపత్రికివెళ్ళి మడమకు కట్టు కట్టించుకోవాలని వైద్యులు వారిని పరీక్షించారు. రెండు రోజులు విశ్రాంతితీసుకోవడం మంచిదన్నారు.

ముఖ్యమంత్రిసోమవారంవిమానాశ్రయంలో నిన్న విమానం కాలిపోయిన స్థలాన్నిచూశారు. తరువాత గాంధి ఆసుపత్రిలోని విమాన ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారిని కుశల ప్రశ్నలు వేశారు. డా. రావు క్రమంగా కోలుకోగలరని అభిప్రాయాన్ని మ.ఖ్య మంత్రి వెల్లడించారు.

ముఖ్యమంత్రి వాడ్ బండ్ ఖైరతాబాద్‌లోని అంజనేయ స్వామి ఆలయానికు వెళ్ళి అర్చన చేయించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

శృంగేరిశారద పీఠాధిపతులు శ్రీమద్ అభినవవిద్యా తీర్థస్వాములవారు శ్రీ దక్షిణామూర్తి ద్వారా మంత్రాక్షతలు పంపారు. పంచాంగాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠాధిపతులు శ్రీ సుజయేంద్ర తీర్థస్వామి ఆదివారం రాత్రి ట్రంకుపోనులో తమ ఆరోగ్యాన్ని గూర్చి కుశల ప్రశ్నలేశారని ముఖ్యమంత్రి అన్నారు.

నిన్నటి ఆటంకం నుంచి ఎలా తట్టుకోగలిగారని మా ప్రతినిధి అడుగగా ఐ.జి.పి. శ్రీ నారాయణరావు. మద్రాసుస్త్రీ ఒకామె విమానంనుంచి తమకు బయటకు రావడానికి తోడ్పడినారన్నారు.

ప్రజలే వాబలం.శం వాళ్ళను చూస్తే వాబాధ అంతా పోతుంది అని అన్నారు.

విమానంలో కూర్చున్నపుడు తాను తెల్టు కట్టుకోలేదని, అందువల్ల వేగంతోముందుకు తోసినట యిందని ముఖ్యమంత్రి అన్నారు.

సిటీబస్సు ప్రమాదంలో బాలుని మృతి

విజయవాడ, డిసెంబరు 18 : ఇక్కడి ఏలూరురోడ్డులో నేటి మధ్యాహ్నం 1 45 గంటల ప్రాంతంలో జి. రవికాంత్(18) అనే బాలుడు సిటీబస్సు ఎక్కుతూ క్రిందపడి, బస్సుమీదనుంచి పోగా ప్రాణాలు వదిలాడు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎస్. శేషగిరిరావు బస్సుడ్రయివరును అరెస్టు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రధానమంత్రిపై హక్కుల తీర్మానం స్వీకరణకు సభాపతి తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : ఒక పార్లమెంటరీ నోటీసులోని అంశాలు ముందుగా పత్రికలకు పొక్కినందుకు ప్రధానమంత్రిపై కాంగ్రెస్ [ఐ] సభ్యుడు ప్రతిపాదించబోయే హక్కుల తీర్మానాన్ని స్వీకరించడానికి సభాపతి శ్రీ కె. ఎస్. హెగ్డే నేడు లోక్‌సభలో తిరస్కరించారు.

సభాహక్కుల ఉల్లంఘనకుగాను శ్రీమతి గాంధికి జైలుశిక్ష విధించి, సభ బహిష్కారం చేయాలని కోరుతూ శ్రీ దేశాయ్ ప్రతిపాదించదలచిన తీర్మానం నోటీసు ముందుగా బయటకు పొక్కడానికి ప్రధానమంత్రి బాధ్యులని శ్రీ మంతాపోడి [కాంగ్రెస్ ఐ] ఆరోపించారు.

శ్రీమతి గాంధిపై హక్కుల తీర్మానం పీడబ్బ కొనసాగించే ముందు శ్రీ దేశాయ్‌పై హక్కుల తీర్మానాన్ని స్వీకరించాలని కోరుతూ సభ్యులు రెండు విడతలు పెద్ద పేట్టున అలజడి రేకెత్తించిన దరిమిలా శ్రీ హెగ్డే మాట్లాడుతూ ప్రధానమంత్రి తమ కార్యాలయమందు ఏ సమాచారం బయటకు పొక్క లేదని స్పష్టంగా ఖండించారని అన్నారు.

ఏ సభ్యుని ప్రకటన సయినా సందేహించడానికి తగిన ఆధారం వుంటే తప్ప సభలోని ప్రతిపక్షాన్ని ప్రకటన వాస్తవమయినదిగా మేము అంగీకరిస్తాము అని శ్రీ హెగ్డే తీర్పు చెప్పారు.

శ్రీ మొరార్జీదేశాయ్‌పై సభహక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రతిపాదనకు యిచ్చినోటీసు సభాపతి పరిశీలనలో వున్నదని, ఉపసభాపతి శ్రీ జి.మురహరిఅంతకుముందుసభలో ఇందిరా కాంగ్రెస్, కాంగ్రెసేతర సభ్యులకు హామీ ఇచ్చారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం కానంతే ఈ విషయమై చెలరేగిన గందరగోళంమధ్య శ్రీ మురహరి మాట్లాడుతూ, ఈ విషయమై మీరు సభాపతిని అడగండి అని సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

శ్రీమతి గాంధికి శిక్ష విధించాలని కోరే తీర్మానం ప్రధానమంత్రి కార్యాలయం నుంచి బయటకు పొక్కిందనడానికి సాక్ష్యాధారాలేవి తెలపనందున, ఈ హక్కులతీర్మానం ప్రతిపాదనకు ఆధారంలేదని సభాపతి శ్రీ హెగ్డే ఇచ్చిన తీర్పు అంతకుముందు శ్రీ మురహరి చదివారు.

మధ్యాహ్నం సభపతి వస్తారని, అప్పుడు అడగవచ్చునని శ్రీ మురహరి అన్న తర్వాత కోపోద్రిక్తులయిన సభ్యులు చల్లబడ్డారు.

తాము ఇచ్చిన నోటీసును హక్కుల సంఘానికి నివేదించాలని ఉపసభాపతిని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఫతేల్, కాంగ్రెస్ [ఐ] సభ్యుడు శ్రీ వసంత్‌సాథే ఒత్తిడి చేసినప్పుడు పలువురు సభ్యులు వారిని బలపరచారు. కొంతసేపు గందరగోళమధ్య సభా కార్యక్రమాలు స్తంభించిపోవడంతో ఏమీ రికార్డు చేయవల్సిన శ్రీ మురహరి అదే శించారు.

గత సంవత్సరం ఇదే పరిస్థితులలో జనతాసభ్యుడు శ్రీ గౌరీశంకరరాయ్ శ్రీమతి గాంధిపై తెచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును హక్కుల సంఘానికి నివేదించడానికి అనుమతించినందుకు కాంగ్రెస్ [ఐ] కాంగ్రెస్ సభ్యులు కోపం వ్యక్తం చేశారు.

సభా కార్యక్రమానికి సంబంధించని ఇతర సమస్యలను ప్రస్తావించకోరుతూ 20 మంది 30 మంది సభ్యుల దాకా ఒకేదఫా లేచడానికి ఉపసభాపతి గట్టి అభ్యంతరం తెలిపారు.

శ్రీమతి గాంధికి విధించేశిక్షపై ప్రధాని ప్రతిపాదించగోరిన తీర్మానం నోటీసు సభ్యులకు అందడానికి ముందే దానికి ప్రచారం ఇవ్వడం జరిగిందని, ఈ విషయం సభాపతి లంగీకరించారని, శ్రీ లక్కప్ప అన్నారు.

ఈ విషయం సభ పరిశీలించడానికి ముందు జనతాపార్లమెంటరీ పార్టీ దీనిపై చర్చించి ఆమోదించిందని, ఇది సభా నిబంధనలను, హక్కులను ఉల్లంఘించడం కాగలదని శ్రీ లక్కప్ప అన్నారు.

క్రిందటేడు శ్రీమతి గాంధి శ్రీ సైరాయ్ ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానం సభా హక్కుల సంఘానికి నివేదించబడిన విషయం శ్రీ ఫతేలో ఉపసభాపతి దృష్టికి తెచ్చారు.

శ్రీ మురహరి :— మీరు తప్పుడు సారాంశాలు తెస్తున్నారు.

(మిగతా 3 వ పేజీలో)

ప్రధాని నివాసంవద్ద ఇం. కాం. వాదులపై బాష్పవాయువు : 500మంది అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 18. శ్రీమతి ఇందిరాగాంధిపై తీసుకోబడిన చర్యను వ్యతిరేకిస్తూ ఇందిరా కాంగ్రెస్ వాదులు నేడు ప్రధాని నివాసం వద్దకు పూలేగింపు జరిపారు ప్రధాని నివాసం వద్ద పూలే గింపుదారులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు గోళాలను ప్రయోగించారు. 500 మంది ఇందిరాకాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

పూలేగింపులో పాల్గొన్న వారు రాళ్లు విసరనారంభించడంతో ఎనిమిది మంది పోలీసులు , ముగ్గురు ఇం కా.కార్యకర్తలు గాయపడినట్లు పోలీసు ప్రతినిధి చెప్పారు. అరెస్టయిన వారిలో ఆర్గురు మునిసిపల్ కౌన్సిలర్లు వున్నారు.

ప్రధానమంత్రికి వినతి పత్రం యివ్వడానికి వెళ్లిన భారతియ ప్రజా సంఘటన సభ్యులు ఆరుగురిని కూడా పోలీసులు అంతకు ముందుగా అరెస్టు చేశారు.

శ్రీమతి ఇందిరాగాంధిని శిక్షించాలన్న జనతా పార్లమెంటరీ పార్టీ నిర్ణయం పూర్తిగా ప్రజాస్వామ్య విరుద్ధమయినదని విపతిత్రములో పేర్కొనబడింది.

కలకత్తాలో

కలకత్తా, డిసెంబరు 18: రాజభవన్‌కు వెళ్లే దారిలో దవర్నాన్నాకి దిగిన ఇందిరా కాంగ్రెస్ మద్దతు దార్లను చెదరగొట్టడానికి పోలీసులు నేడు లాఠీ చార్జి జరిపినట్లు వార్తలు వచ్చాయి.

(మిగతా 3 వ పేజీలో)

చరణ్‌సింగ్‌కు జయప్రకాశ్ విజ్ఞప్తి

ఫెడరల్ పార్టీ ఏర్పాటు ఆలోచనకు స్వస్తిచెప్పాలి

పాట్నా, డిసెంబరు 18 : దేశాన్ని ఒకటిగా వుంచి, ప్రజాస్వామ్యాన్ని చైతన్యవంతంగా వుండేట్లు పరిరక్షించగలిగిన ఏకైక రాజకీయ శక్తి అయిన జనతాపార్టీని బ్యాతను విచ్ఛిన్నం చేయగల ఫెడరల్ పార్టీ ఏర్పాటుచేసేఆలోచనకు స్వస్తిచెప్పవలసిందిగా, జనతాపార్టీ ప్రధాన నిర్మాతలలో ఒకరూ, మాజీ దేశీయాంగ మంత్రి అయిన శ్రీ చరణ్‌సింగ్‌కు, నేడు శ్రీ జయప్రకాశ్ నారాయన్ విజ్ఞప్తి చేశారు.

నేడిక్కడ విడుదలచేసిన ఒక ప్రకటనలో ఫెడరల్ పార్టీ ఏర్పాటుచేసే ఆలోచన చాలకాలం క్రిందటే జరుపబడి, జనతాపార్టీ ఏర్పాటుకు ముందు అందరి పూర్వపు అంతస్థిత ఏర్పాటు, అట్టి ఆలోచనను లోపపుచ్చాలు అని పేర్కొన్నారు.

"మన స్థితిలో, ఫెడరల్ పార్టీ ఏర్పాటు గురించిన మాటలు మాట్లాడటం 1967 లో ప్రారంభం అయిన సమైక్యతా ప్రక్రియను తలక్రిందులు చేయటమే అవుతుంది" అని శ్రీ జయప్రకాశ్ పేర్కొన్నారు.

"కాంగ్రెసుకు ప్రజాస్వామిక ప్రత్యామ్నాయమైన పార్టీని ఏర్పాటుచేసే ఆలోచన ఆచరణ రూపంలోకి రావటానికి ఒక దశాబ్దం పట్టింది, ఈ ప్రక్రియను నిలువరించటకు గానీ, తలక్రిందు చేయుటకుగానీ, ప్రయత్నించటం తిరోగమన చర్య, చరిత్ర చక్రం వెనుకకు త్రిప్పటం అవుతుందని, శ్రీ నాయన్ పేర్కొన్నారు.

"1977 ఎన్నికలలో భారత ప్రజలు జనతా పార్టీకి వోటు చేశారు కాని, అందరి వివిధ అంతర్గత పార్టీలకుగానీ, వాటి నాయకులకుగానీకాదు. జనతాపార్టీ ప్రజల ఆభిలాషలకు ప్రతీక. ఈ పార్టీ సమైక్యతను భంగపరచటకు చేసే ప్రయత్నం ప్రజలు పుంచిన విశ్వాసాన్ని భంగపరచడం, వంచించటం మాత్రం అవుతుంది, వారి ఆదర్శాలూ ఆకాంక్షలను వమ్ముచేసినట్లు అవుతుంది" అని శ్రీ జయప్రకాశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు.



వెంగళరావుపై విజ్ఞప్తిదార్ల ఆరోపణలు విమద్‌లాల్ కమిషన్ తిరస్కృతి

నివేదికకు కేంద్రప్రభుత్వం ఆమోదం : పార్లమెంటులో వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ టి. వెంగళరావుపై విజ్ఞప్తిదార్లు చేసిన ఆరోపణలను విమద్‌లాల్ దర్యాప్తు కమిషన్ త్రోసిపుచ్చింది.

విమద్‌లాల్ కమిషన్ రెండవ అంచనా నివేదిక కేంద్రప్రభుత్వానికి లక్నోబరు 29న సమర్పించబడింది. దానిని నేడు పార్లమెంటుకు సమర్పించారు. మాజీ ముఖ్యమంత్రి "నిర్మొగమాటంగల సత్యంపరికే నిజాయితీగల సాక్షి" అని, రాము కమిగొప్పట్లు కమిషన్ స్పష్టం చేసింది.

మే 31న సమర్పించిన మొదటి నివేదికలో శ్రీ వెంగళరావుకు వ్యతిరేకంగా కమిషన్ చేసిన ఎన్నికలను చెల్లనట్లుగా, శ్రీ వెంగళరావు సాక్షిగా సత్యం చెప్పలేదని అనటానికి రెండవ నివేదికలో మాటమాత్రం ఆధారం లేదు.

మొదటి నివేదికలో శ్రీ సంజయగాంధి 1976 డిసెంబరులో ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి అదే సంస్థ విపరీతమైన ఆడంబరంలో కూడిన స్వాగతం ఇవ్వటానికి ఏర్పాటు చేయటంలోనూ మూడు దోషాల విషయంలో శ్రీ వెంగళరావు అనుచితంగా ప్రవర్తించినట్లు కమిషన్ తీర్పు ఇచ్చింది.

కేంద్ర ప్రభుత్వం ఆమోదం

విమద్‌లాల్ సంఘం నివేదికను తాము ఆమోదించినట్లు కేంద్రప్రభుత్వం నేడు ప్రకటించింది. సంఘం నివేదికలో పాటు పార్లమెంటుకు సమర్పించిన కార్యాచరణపత్రంలో ప్రభుత్వం ఈ విషయాన్ని తెలియ జేసింది. నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వారి రిపార్టుకోసం అవసరమయితే తగుచర్యలు తీసుకోవడం కోసం పంపిస్తున్నామని కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

విజ్ఞప్తిదార్లు శ్రీ పి. జనార్దన రెడ్డి, శ్రీ కె. రంగదాస్ ప్రమాణపూర్వకంగా ఇచ్చిన సాక్ష్యాలాం ఎంత, (నిజానికి వీటిలో చిన్న సాక్ష్యాలను కమిషన్‌కు అందజేసి ఎవి విజ్ఞప్తిదార్లు శ్రీ చేకూరి కాశయ్య)

(మిగతా 3 వ పేజీలో)

ఆంధ్రపత్రిక
సిద్ధార్థి నామ సంవత్సరాది సంచిక

మనవి

ఎప్పటిలాగే ఆంధ్రపత్రిక ఉగాది సంచిక (సిద్ధార్థి నామ సంవత్సరాది సంచిక) కి తమ రచనలు పంపవలసిందిగా రచయిత (త్రు) లకి మనవి చేసుకుంటున్నాము.

రచనలు జనవరి ఆఖరిలోగా మాకు చేరేటు పంపాలని కోరుకుంటున్నాము.

కవరుమీద, వ్రాత పతిమీద కూడా స్పష్టంగా "ఉగాది సంచిక"కి అని రాయాలని మనవి చేసుకుంటున్నాము.

సంపాదకుడు.

ది విజయవాడ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ
15వ బ్రాంచి- పెనుగంచిప్రోలు- (నందిగామ తాలూకా)
ది. 19-12-78 ప్రారంభోత్సవం సా. 5 గం॥కు

ప్రారంభకులు :
గౌ॥ శ్రీ ఎస్. అమరనాథరెడ్డి
సహకార శాఖామాత్యులు

అధ్యక్షులు :
గౌ॥ శ్రీ ఎ. వెంగళరెడ్డి
రవాణాశాఖామాత్యులు

గ్రామసీమలయందలి రైతులు, బలహీనవర్గములవారు, డిపాజిటర్లు, సహకారులు, మాబ్యాంకుకార్యక్రమములలో విరివిగాపాల్గొని జయప్రదం చేయగోరుచున్నాము. అమూల్యమయిన మీ అభిమానాన్ని కాంక్షిస్తూ

సూర్యదేవర వెంకటకృష్ణమూర్తి, ప్రియదర్శిదాసీ, ఐ.ఎ.ఎస్
కార్యదర్శి. చైర్మన్/జాయింటు కలెక్టర్, కృష్ణా

ప్రకటన

మాకు సంబంధించిన ల్యాండ్ రిజిస్ట్రేషన్ డస్తావేజులు, షేర్ డూప్లికేట్ 'కే'లు,మరియు ఆభర్కీ కాగితాలు, ఇతర ముఖ్య కాగితాలు, కొంత నగదుతో నవో తి. 14.12.1978 రాత్రి మా డ్రాండీషాప్ (స్టేషన్‌రోడ్) లో జరిగిన చోరీలో అపహరింపబడినవి ఆ దస్తావేజులు ఇతర కాగితాలు ఇతరులెవరికీ ఉపయోగపడవనీ వాటి నెక్కడా పారవేసినట్లుంటారు. అట్టి కాగితాలు లభించిన అందజేసినను, లేదా పోస్టుద్వారా తెలిపినను వారికి కృతజ్ఞతలతోపాటు, తగు పారితోషికం అందజేయగలము. దస్తు

ఆర్. రాజలింగం,
లేట్ డి. శంకరయ్య, బార్ షాప్,
స్టేషన్ రోడ్, ఖమ్మం (ఆం.ప్ర.)
ఫోను నెం: 8677 మరియు 8697,

హాయాత్‌నగర్
పంచాయతి సమితి
రంగారెడ్డి జిల్లా 501 505
టెండరు నోటీసు
Re C2/631/78 Dt. 15-12-1978

హాయాత్‌నగర్ బ్లాకు పరిధిలోగల ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు స్టేషనరీ మొదలగునవి సరఫరాచేయుటకై రిజిస్టర్డ్ సప్లయర్స్‌నుండి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారమును సమితి కార్యాలయములో, తేది 26.12.1978 వరకు సాయంత్రము 3.00 గంటలకు రు. 25 లు చెల్లించి పొందవచ్చును. ధరావత్తు రు. 1,000లు సమితి నిధులలో జమచేసి, పూర్తిచేయబడిన టెండర్లను తేది 28.12.1978న 3.00 గంటల వరకు సమితి కార్యాలయములో స్వయంగా అందజేయవలయును.ఆరోజే సాయంత్రము 4—30గంటలకు టెండర్లు తెరువబడునని కూడా తెలియజేయడమైనది.

మండల వికాసాధికారి,
పంచాయతీసమితి, హయాత్‌నగర్.

నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, సూర్యలంక ఏర్‌ఫోర్స్‌స్టేషన్‌లో ప్రస్తుతం చౌకీదారుగా పుద్యోగియైయుంటూ,ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకా, ఖాజీపాలెం గ్రామస్థుడైన పి వెంకటరాజు కుమారుడైన శ్రీ పి. శివరామరాజుకు నోటీసు.

ఈ క్రింది ఆరోపణలతోగల ఛార్జిషీటును సర్వీసు డాకుమెంట్లలో సమోదైన నీ డిపార్టుమెంటు అడ్రసుకు మరియు (ప్రస్తుత అడ్రసుకు పంపివేయరిమిలో, సదరు వ్యక్తి ఆచూకీ తెలియలేదని పోస్టల్ అధికారులచే నీకుపంపిన రిజిస్టర్డు అక్నాలెడ్జిమెంటు ఉత్తరం త్రిప్పిపంపబడినది.

(1) ముందుగా అనుమతి లేకుండా అనధికారికంగా 6 మే 1977 నుంచి 25 జూన్ 1978 వరకు 416 రోజులు డ్యూటీకి గైరుహాజరగుట.

(2) 13 అక్టోబరు 1978 నుండి సరియైన అనుమతి / అధికారము లేకుండా డ్యూటీకి గైరుహాజరగుట.

ఇందుమూలముగా నీకు తెలియజేయడమేమనగా "నిన్ను సర్వీసు నుండి ఎందుచేత తొలగించరాదో" అనుటకు నీ వ్రాతపూర్వక సంజాయిషీని ఈ ప్రకటన వెలువడిన ఒక నెలలోగా నీవు దాఖలుపర్చుకొనవలెను.

కమాండింగ్ ఆఫీసర్,
ఏర్‌ఫోర్స్‌స్టేషన్, సూర్యలంక.
తేది 16.11.78

davp. 682 (396) 78

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము
పంచాయతీరాజ్, సైక్లోన్, కృష్ణా, మచిలీపట్నం
టెండరు నోటీసు నెం. 46/78—79 తేది 12—12—78

కింద చేయబడిన టెండర్లు నిర్ణయించిన ఫారములో ఈ క్రింద సూచించబడిన పనులకు కృష్ణాజిల్లా, పంచాయతీరాజ్య, సైక్లోన్‌డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మచిలీపట్నం వారిచే తేది29—12—78 సాయంత్రము గం.4—00లవరకు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రము గం.4—15నిమిషములకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును.

పంచాయతీరాజ్య, సైక్లోన్‌డివిజన్, ఎగ్జిక్యూటివ్‌ఇంజనీరు, కృష్ణా, మచిలీపట్నంవారిచే తి26—12—78 వరకు ఆఫీసు పనిచేయురోజులలో పనిచేయు వేళలందు టెండరుఫారములకు దరఖాస్తులు స్వీకరించబడును. టెండరుఫారములు ఖరీదు "003 ఇంజనీరింగ్ ఫండ్స్" కున్నూ, "సేల్స్‌టాక్స్" 040 జనరల్ సేల్స్‌టాక్స్"కున్నూ జమచేసి వేరువేరు చలానాలను దరఖాస్తుకు జతపరచవలెను.టెండరుఫారములు తేది27—12—78న ఇవ్వబడును. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయురోజులలో పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

టెండరు నోటీసులోని వరుసనెంబరు	పనియొక్కపేరు.	ప్రథమ ధరావత్తు	కంట్రాక్టు పద్ధతి	పనిచేయుటకు నిర్ణయించిన కాలము	టెండరు ఫారం ఖరీదు	అమ్మకపు పన్ను
		రూ			రూ.	రూ.పై.
1.	మండవల్లి పంచాయితీ సమితిలోనడుపూరువాడవల్లి—కోరుకొల్లు రోడ్డు, కిలోమీటరు 15/6నుండి16,6 వరకు (మొదటిభాగం)	1,250	ఎల్.ఎస్	3నెలలు	15	0—64
2.	కైకలూరు పంచాయితీ సమితిలోనడుపూరువాడవల్లి—కోరుకొల్లురోడ్డుకిలోమీటరు 24/6నుండి26/6 వరకు	2,500	డిటో	డిటో	25	1—05
3.	బంటుమిల్లి పంచాయితీ సమితిలోముంజులూరునుండి బోడగుంటకిలోమీటరు0/0 నుండి3/0వరకు.	2,500	డిటో	డిటో	25	1—05
4.	ఏలూరునుండినివపరపూడి	2,000	డిటో	డిటో	20	0—85

(సం.) ఎమ్. రాఘవులు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
పంచాయితీరాజ్య, సైక్లోన్, మచిలీపట్నం.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక చదవండి

ఉద్యోగాలు

విదేశాల్లో ఉద్యోగాలు! అమెరికా, ఆస్ట్రేలియా—కెనడా—మిడిల్ ఈస్టులు, ఆయిల్‌రిగ్గులు, ఉద్యోగాలకు 103రిజిస్ట్రర్డు ఎంప్లాయ్‌మెంట్ కేంద్రాల అడ్రసులు, అప్లికేషన్ ఫారాలూ! ప్రభుత్వ సర్క్యులర్ వివరాలు వెల : రు. 2. ఎం.ఒ. ద్వారా మూడు రూపాయలు పంపినవారికి పంపబడును.
జనత ప్రచురణలు, విజయవాడ—3.

ప్రకటన

శ్రీ దేవీ కుంకుమ సకలకార్యసిద్ధికి, సకలదోష నివారణకు4రూ. ఎం.ఒ. చేయండి. వివరాలకు 40పై.పోస్టు స్టాంపులు పంపుమా ఎం. చంద్రమౌళి, [ఎస్ట్రాలజర్] కృష్ణలంక, విజయవాడ—2

కావలెను

మధ్యప్రాచ్య దేశాలలోని మా వివిధరకాల ప్రాజెక్టుల కొరకు ఈక్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (ఏ) క్రేన్ ఆపరేటర్ (బి) డంపర్ డ్రైవర్ (సి) బ్యాచింగ్ ప్లాంటు ఆపరేటర్ (డి) షావెల్ ఆపరేటర్ (ఇ) కార్పెంటర్లు (ఎఫ్) వర్క్ మిస్త్రీ (జి) మ్యాసన్స్ (హెచ్) ఆన్‌స్కిల్డ్ లేబరర్స్ (ఐ) బార్‌బెండర్లు. పాస్‌పోర్టుగల్గివున్నవారు మాత్రమే పూర్తి వివరాలతో ఈ క్రింది వారికి వ్రాయవలెను. సామ్ దత్ బిల్డర్స్ (ప్రై) లిమిటెడ్, 56 కమ్యూనిటీ సెంటర్ ఈస్ట్‌ఆఫ్ కైలాస్, న్యూఢిల్లీ—110024.

శ్రీ శ్రీ శ్రీ మదనగోపాల స్వామివారి దేవస్థానము
బల్లిపాడు,తణుకు తా.(ప గో.జిల్లా)
వేలం ప్రకటన

పై దేవస్థానము వారికి చెందిన ఈదిగువ వివరించినధాన్యం తేది26.12.78 మధ్యాహ్నం గం. 1—00లగాయితూ సదరు దేవాలయము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే, పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం స్టేషనురోడ్డులోవున్న పశ్చిమగోదావరిజిల్లా రైస్‌మిల్లర్లు అసోసియేషను బిల్డింగులో ఎండోమెంట్సు డిపార్టుమెంట్సుఅధికార్ల సమక్షమందు బహిరంగవేలం వేయబడునన్నీ కావలసినవారు ధరావత్తులు చెల్లించి, పాటలో పాల్గొనవలసినదనీ, పాట షరతులు వేలం కలమందుగాని, సదరు దేవస్థానము ఆఫీసు (బల్లిపాడులో) వద్ద ఆఫీసు పనిచేయువేళల యందు తెల్సుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియ చేయడమయినది.

సదరు ధాన్యం మొత్తంగాగాని, లాటులో గాని వేలం వేయబడును. ధాన్యం బల్లిపాడు అలయము గోడౌన్సులో మన్నవిచ్చి శాంపిల్సు చూచుకొనవచ్చును. సరుకు బల్లిపాడులోనే డెలివరి ఇవ్వబడును.

అమ్మకమునకున్న ధాన్యంవివరము

ధాన్యమువివరము	అమ్మకమునకున్న సర్కు వివరము బస్తాలో బస్తా 1:75కి.జ. చా.
1. 1977—78సార్వసంకణ	75బస్తాలు
2. „ పలుణ	243బస్తాలు
3. „ అక్కుల్లు	76బస్తాలు
4. 1977—78ద్వాయ జయ	987బస్తాలు
5. „ 4—14	217బస్తాలు

(సం) బి వి. ఎన్. గుప్త,
కార్యనిర్వాహణ అధికారి.
బల్లిపాడు, 9.12.78

ఆహారసంస్థ ప్రకటనలు బూటకం : పిన్నమనేని విమర్శ

[స్వకీయ విలేఖరి]

గుడివాడ, డిసెంబరు 18: రైతులు శ్రమించి పండించిన ధాన్యం అటు ఆహార సంస్థ కొనుగోలు చేయక, ఇటు మిల్లరు కొనుగోలు చేయక, పంట రైతులవద్ద ఉండి కొత్త, పాత బకాయిలతో సతమతమవుతూ ఉంటే రెవిన్యూ అధికార్లు శిస్తులు ఎగ్గొట్ల నిమిత్తం రైతులను వేధిస్తున్నారని వాగిళ్ల, పత్రుల బెదిరిస్తూనంటూ రైతుల వద్దనుంచి ఫిర్యాదులు వస్తున్నాయని నిన్న సాయంత్రం ఇక్కడకు 20 కి. మీ. దూరంలో ఉన్న కైకలూరు రూరల్ ప్రతిపాదు గ్రామంలో విద్యుద్దీకరణ ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన ముదినేపల్లి తాసిల్ సభ్యుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అన్నారు.

రైతుల వద్ద నుంచి శిస్తులు, జకాయిల నిమిత్తం వాటి కిమ్మంటు గల ధాన్యం తీసుకో వలసిందని, అందుకు రైతులు సంసిద్ధంగా ఉన్నారని, రెవిన్యూ అధికారులకు ఆయన సలహా ఇచ్చారు.

అలా చేయని పక్షంలో రైతుల్లో అసంతృప్తి కలిగి తిరుగుబాటు రాగలదని, దానికి రెవిన్యూ అధికార్లు, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుందని, శ్రీ పిన్నమనేని హెచ్చరించారు.

కేంద్ర ప్రభుత్వము ధాన్యం బస్తాకు రు. 66 లు నిర్ణయించినప్పటికీ ఆహార సంస్థ ఏదో కుంటి సాకులు చెప్పి రైతుల వద్ద నుంచి ధాన్యం కొనడానికి నిరాకరిస్తాందని, ఆహార సంస్థ ధాన్యం కొనుగోలు చేస్తున్నామంటూ చేస్తున్న ప్రకటనలు పట్టి బూటకమని ఆయన విమర్శించారు.

మిల్లర్ల వద్ద ఇంకా పాతధాన్యం నిల్వలో ఉన్నాయని వారు కొనే స్థితిలో లేమని అంటున్నారని, రైతులు తమ వద్ద ఉన్న ధాన్యం ఏమి చెయ్యాలో తోచని దైన్య స్థితిలో ఉన్నారని శ్రీ పిన్నమనేని ఆవేదన వ్యక్తం చేశారు.

విద్యుద్దీకరణ గురించి మాట్లాడుతూ, జిల్లాలో కైకలూరు బందరు తాలూకాలు వెనుకబడి ఉన్నాయని 2 ఏళ్లలో అన్ని గ్రామాలకు విద్యుద్దీకరణ జరగగలదనిఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

విద్య, విద్యుత్తు, రెండింటివీనాద గ్రామాభివృద్ధి ఆధారపడి ఉంటుందని రైతులు ఒక్క వ్యవసాయం మీదనే ఆధారపడకుండా విద్యుత్ ద్వారా చిన్న పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి చెందాలని ఆయన సలహా ఇచ్చారు.

500 మంది క్రైస్తవులు, హరిజనులు ఉండే ఈ గ్రామ విద్యుద్దీకరణ పథకానికి గుడివాడ ఆర్. డి. ఒ. శ్రీ ఎస్. బాబూరావు ప్రారంభోత్సవం చేశారు.

కైకలూరు శాసన సభ్యుడు శ్రీ కసుమూరి బాపిరాజు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ప్రజా ప్రతినిధులద్వారా పరిష్కరించుకోవాలని సలహా ఇచ్చారు.

గుడివాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ పి. వి. కృష్ణారావు అందజేసిన దుప్పట్లను జాయింట్ కలెక్టర్ శ్రీ ప్రియదర్శిదాస్ పేదలకు పంచి పెట్టారు.

సర్పంచి శ్రీ వరదాచం వందన సమర్పణ చేశారు.

చించినాడ రాజకీయ హత్యకేసు విచారణ ప్రారంభం

[స్వకీయ విలేఖరి]

ఏలూరు, డిసెంబరు 18 : పశ్చిమ గోదావరిజిల్లా, పాలకొల్లు, శివారు చించినాడ గ్రామంలో రాజకీయ పాతకక్షలు తగాదాల కారణంగా మార్క్సిస్టుపార్టీ కార్యకర్త, ఇందిరాకాంగ్రెసువారు హత్యచేశారని ఆరోపించబడి సంచలనం కలిగించిన హత్యకేసు విచారణ 12వ తేదీన ఇక్కడ జిల్లా జడ్జి శ్రీ వి. రామారావు ఎదుట ప్రారంభమైంది.

చించినాడ గ్రామంలో 1978 మే 17న ఉదయం మార్క్సిస్టుపార్టీకి చెందిన చేంద్ర సత్యనారాయణ, కొయ్యాకొమ్మాల్ పొలంలో పిల్లిపెసర పంటకు కాపలాకాస్తుండగా కొన్ని గేదెలు ఆ పొలంలో పడటంతో కొట్టి తరిమి వేశాడు. తనుగేదెల్ని తరిమివేశాడనేకోపంతో, పాత రాజకీయ కక్షలను మనసులో పెట్టుకొని ఇందిరా కాంగ్రెసుకు చెందిన చేంద్ర గంగాచలం, రుద్రరాజు సుబ్బరాజు, రుద్రరాజు సత్యనారాయణరాజు, చేంద్ర భగవాన్‌దాసు కత్తులతోనూ, పుల్లులగాలీలు, చేంద్ర చిన వెంకన్న, పాత్రూరి రామకృష్ణంరాజు,ముదుమూరి వెంకటపతిరాజు, రుద్రరాజు బాలకృష్ణంరాజు, రుద్రరాజు సత్యనారాయణరాజు, రుద్రరాజు కృష్ణంరాజు, రుద్రరాజు జయప్రకాశనారాయణరాజు,రుద్రరాజు విశ్వనాథరాజు, సంబూరి రామరాజు, రుద్రరాజు సత్యనారాయణరాజు, రుద్రరాజు కాశీవిశ్వనాథరాజు రుద్రరాజు రామేశ్వరబంగారురాజు,రుద్రరాజు తిరుపతిరాజు, వేడిది వెంకన్న కర్రలతోనూ అక్రమంగా గుమికూడి మొదటి నిందితుడు చేంద్రగంగాచలం, రెండవ నిందితుడు రుద్రరాజు సుబ్బరాజు మూడవ నిందితుడు రుద్రరాజు సత్యనారాయణరాజు కత్తులతో చేంద్రసత్యనారాయణను కడుపులో పొడిచి చంపారు. మధ్యలో అడ్డువచ్చినవారిని నారాయణను వాళ్లవ నిందితుడు చేంద్ర భగవాన్‌దాసు కత్తితో పొడిచాడు. తీవ్రంగా గాయపడినవారాయణ ఏలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చబడి 20న తే న మృతి చెందాడని ప్రాసిక్యూషన్ ఆరోపించింది.

ఈ ఉభయ వర్గాలపైన గ్రామతగాదాల కారణంగా అనేక కేసులు పెట్టబడి ఉన్నాయని కూడా ఆరోపించబడింది.

ప్రాసిక్యూషన్ తరపున కొత్తసూర్యారావు, చేంద్రసత్యనారాయణ సాక్ష్యం చెప్పారు.

శ్రీయుతులు డి. శివకుమారశాస్త్రి, డి. మల్లిఖార్జునరావు, మోచర్ల రాజారావు నిందితుల పక్షాన వాదిస్తుండగా, శ్రీ మాగంటి వెంకటేశ్వరరావు,ప్రాసిక్యూషన్ నిర్వహిస్తుండగా శ్రీ పి. ఎస్. ఆర్. మూర్తి సహకరిస్తున్నారు.



తాడేపల్లిలో ప్రభుత్వ కళాశాలను విద్యామంత్రి శ్రీ భవనం వెంకట్రాం ఈ మధ్య ప్రారంభించారు. సభకు అధ్యక్షత వహించిన సభాపతి శ్రీ కొండయ్య చౌదరిని కూడా చూడవచ్చు.

ఇందిరా కాంగ్రెసు వాదులకు శ్రీ వాజ్‌పేయి మందలింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 18 : శ్రీమతి గాంధికి లోక్‌సభనుండి గౌరవంలేకపోతే ఆమె చిక్కమగళూరు నుండి లోక్‌సభలో ప్రవేశించడానికి ఎందుకు ప్రయత్నించింది ? అని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ ఇవ్వాట జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ అడిగారు.

శ్రీమతిగాంధిని శిక్షిస్తే సత్యాగ్రహం చేస్తామని బెదిరిస్తున్నందుకు, రాజ్యసభ కార్యక్రమాలను స్థంభింప ప్రయత్నిస్తున్నందుకు శ్రీ వాజ్‌పేయీ కాంగ్రెసు (ఐ) వారిని మందలించారు.

తన కుమారుని కోసం శ్రీమతిగాంధి సమాచారం సేకరించిన నల్గురు ప్రభుత్వాధికార్లను వేధించే పనికు వెళ్లిందని ఆయన అన్నారు.

ప్రస్తుతం చర్చలో ఉన్న హక్కుల సమస్య ఎమర్జన్సీ పూర్వసమయానికి సంబంధించిందని ఎమర్జన్సీలో ఆమె జరిపిన అక్రమాల విషయం న్యాయస్థానాలు చూస్తాయని జనతా ఎం.పి.లు శ్రీ రబిరే, శ్రీ కె. ఎల్. గుప్త అన్నారు.

99 శాతం జనతా ఎం. పిలు శ్రీమతి గాంధిని కటినంగా శిక్షించాలని కోరుతున్నారని శ్రీ రే అన్నారు

సభ జరుగుతుండగా కొందరు కాంగ్రెస్ (ఐ) సమర్థకులు శ్రీమతిగాంధిని శిక్షించడం కేవలం ఒకక్షుద్ర అని వ్రాసిఉన్న కరపత్రాలను విసిరారు. వారు నినాదాలుతోసి సభను భగ్నం చేయాలని కూడా ప్రయత్నించారు.

బస్సు-జీపు ఢీకొని 9 మంది మరణం

కోడికోడ్, డిసెంబరు 18 : ఇరుటికి 65 కి.మీ దూరాన ఉన్న విత్రివద్ద నిన్న మధ్యాహ్నం ఒకజీపు, కేరళ ఆర్. టి. సి. బస్సు ఢీకొనడంతో ఒక పసిపాప సహా 9 మంది మరణించారు. మరి ఆరుగురికి గాయాలు తగిలాయి. గాయపడ్డవారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. వారంతా వైద్యశాలా ఆసుపత్రిలో చేర్పించబడ్డారు.

బస్సు కాలికట్‌నుండి వస్తూంది. మరణించిన వారంతా జీపులో ప్రయాణం చేస్తున్నారు.

శాంతి పెంపొందెందుకు ఈ నిర్ణయం : కార్టర్ వివరణ

వాషింగ్టన్, డిసెంబరు 18: అమెరికా చైనాలమధ్య సాధారణ సంబంధాలు నెలకొనేందుకు అవసరమైనంత ముందుగా చర్చలు రేపుకునేందుకు అమెరికా అధ్యక్షుడు శ్రీ కార్టర్ నిర్ణయించినట్లు వాషింగ్టన్ లోను పెకింగ్‌లోను ప్రకటించబడింది.

శాంతిని పెంపొందించడంకన్నా మరే ఉద్దేశమూ ఇందులేదని శ్రీ కార్టర్ అమెరికనులకు వివరించారు.

అమెరికా తైవాన్‌తో దౌత్య సంబంధాలను, పరస్పర రక్షణ ఒప్పందాన్ని రద్దుచేస్తుందని వాషింగ్టన్ గతరాత్రి ప్రకటించింది. ఈ వార్త తైవాన్‌లోని జాతీయ చైనా అధికార్లను చకితం చేసింది. అమెరికా తమ ప్రయోజనాలను దెబ్బతీసిందని వారన్నారు.

సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ చర్య తొలి ఫలితంగా అమెరికన్ పౌరులకు చైనా వెళ్లడం ఉంటుందని భావింపబడుతోంది.

చైనాకు అమెరికా యాత్రికులు కూడా పెరుగుతారని, పరస్పర వాణిజ్యంబాగా పెరుగుతుందని భావింపబడుతోంది.

చైనా దీర్ఘకాలంగా కోరుతున్న వానిని అమెరికా ఆమోదించినప్పటికి తైవాన్ భద్రతకు, సంక్షేమానికి భంగం ఉండదని విశ్వసిస్తున్నామని శ్రీ కార్టర్ అన్నారు. అమెరికా చైనాల మధ్య వ్యవసాయ వాణిజ్యం పెరగడమేగాక అమెరికా కంపెనీలు చైనా భవిష్య వనరులను, స్పెట్రోలియం వనరులను వెలికి తీయడంలో సాయపడడానికి కూడా కాంట్రాక్టులు కోరుతున్నాయి.

రాష్ట్ర జనతా పార్టీ కోశాధికారి మృతి

హైదరాబాదు, డిసెంబరు 18: ఆంధ్రప్రదేశ్ జనతా పార్టీ కోశాధికారి శ్రీ సి.హెచ్. విజయవర్మగారు గుండెపోటు కారణంగా నిన్న ఉదయం విజయవాడలో మరణించారు. ఆయన వయస్సు 64 సంవత్సరాలు. భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

యువజనకాంగ్రెసు(ఐ) హెచ్చరిక

బెంగుళూరు, డిసెంబరు 18 : శ్రీమతి గాంధిపై చర్య తీసుకుంటే చేలాని కాంగ్రెసు (ఐ) కార్యకర్తలు నగరంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ముందు పికెటింగ్ జరుపుతారని యువజన కాంగ్రెసు [ఐ] కార్యవరణ సంఘం అధ్యక్షులు శ్రీ కె. ఎ. జార్జి హెచ్చరిక చేశారు.

లంచాపై ప్రస్తుత ప్రజాస్వామ్యవిరుద్ధ, పగసాధింపు చర్యను విరమించాలని ప్రధానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తికి సిద్ధంగా తమ పార్టీ ప్రముఖులు 24 మంది రేపు నగరంలో నిరాహారదీక్ష జరుపుతారని ఆయన అన్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి శ్రీ గోవిందరాదాయస్కు విస్తృతంగా సహకరించబడుతుందని కూడా శ్రీ జార్జి అన్నారు.

శ్రీమతి గాంధిపై చర్య నివారణకు రాష్ట్రపతికి విజ్ఞప్తి

మద్రాసు, డిసెంబరు 18: హక్కుల సమస్యపై శ్రీమతి గాంధిపై తీసుకొన్న సంకల్పించబడిన చర్యను నివారించి తద్వారా ప్రజాస్వామ్య పరిణామాలను నివారించవలసిందిగా తమిళనాడు స్వతంత్రోద్యమకారుల సంఘం రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డికి విజ్ఞప్తి చేసింది. ఈ విషయమై ఆ సంఘం పేడొక తీర్మానం చేసింది. కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న స్వాతంత్ర్యయోధులకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్ ఇవ్వాలని సంఘం తమిళనాడు ప్రభుత్వాన్ని కోరింది.

జెరూసలేంలో బాంబు పేలి పలువురికి గాయాలు

జెరుసలేం, డిసెంబరు 18: జెరూసలేం పాలిమేరల్లో ఒక కొత్త నివాస గృహంవద్ద ఒక కోచిలో బాంబు పేలి పలువురు గాయపడ్డారు. గత జూన్‌లో అదే చోట బాంబు పేలి స్కూలు బస్సులో వెళ్తున్న 6 గురు మరణించారు. 9 మంది గాయపడ్డారు.

జవాన్‌ల సర్వీసు గడువు 18 సం లకు పెంచే యోచన
— జగజీవన్‌రామ వివరణ

ఏ లూరు, డిసెంబరు 18 : సైన్యంలో జవాన్‌ల సర్వీసుదాల పరిమితిని 15 ఏళ్ళ నుంచి 18 ఏళ్ళకి పెంచటం లవుతుం దేమో పరిశీలించవలసిందిగా తాము తమ మంత్రిత్వ శాఖలలోని సీనియర్ అధికార్లను కోరామని రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ మాజీసైనికుల సమావేశంలో మాట్లాడారు.

ఉద్యోగవిరమణ వయస్సు సమీపించే జవాన్‌ల జీవనం సాగించటానికి అనువుగా, వీరికి ఒక ప్రత్యేకమైన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయనచెప్పారు.

రక్షణదళాలలో పనిచేసే వారి సర్వీసు పరిస్థితులను మెరుగుపరచ టానికి ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలను ఆయన గుర్తు చేస్తూ మాట్లాడారు.

రక్షణ సర్వీసులలో, వివిధ కులాలవారి తేడాలను నిర్మూలించటానికి తాము కృషి చేస్తున్నామనీ, త్వరలోనే అందరికీ ఒకే భోజనశాల [మెస్] ఏర్పడగలదని ఆశిస్తున్నామనీ రక్షణమంత్రి అన్నారు.

ఉత్తరప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం నుంచి అభ్యర్థన అందే పక్షంలో ఇక్కడ [ఏటావాలో సైనిక పాటశాల ఏర్పాటు చేయవచ్చునని రక్షణమంత్రి తెలియజేశారు.

స్థానిక ఆసుపత్రులో టి. బి. విభాగానికి తాము తంఖుస్థాపన జరిపామనీ ఈ విధ గానికి అన్ని విధాల సహాయం చేయగలమనీ పక్షంలో ఒక నెల కటిన శిక్ష విధించారు.

ఆయన హామీ యిచ్చారు.

మాజీ సైనికుల పునరావాసానికి వివిధ సౌకర్యాలను గురించి సమావేశం వివరించే పుస్తకం ఒకటి ఈ సందర్భంలో ఆవిష్కరించబడింది.

అనేకమంది పౌరులుయిన మాజీసైనికులకు, రక్షణమంత్రి, దుప్పట్లనూ, బహుమతులనూ పంపిణీచేశారు.

కాకినాడలో జూద గృహాలపై దాడి

కాకినాడ, డిసెంబరు 18 : కె. బాలకొండయ్య (కమాండెంట్ ఇన్‌చార్జి సబ్ డివిజన్, కాకినాడ) పర్యవేక్షణలో పట్టణ ఛాంతి, భద్రతల సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రామమోహనరావు, సబ్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. శేషగిరిరావు, ఎం. సుబ్బారావుగార్లు, కాకినాడ, రామచంద్రపురంలో జూద గృహములపై దాడి జరిపి 36 మందిని అరెస్టు చేసి సుమారు రు. 1996 లు నగదు స్వాధీనపరచుకున్నారు. వారిని, ఆయా కోర్టులలో హాజరుపరచగా రెండవ అదనపు జుడిషియల్ ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ కాకినాడ, అదనపు జుడిషియల్ ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్, రామచంద్రపురంవారు ఒక్కొక్కరికి ముప్పైగి అయిదు రూపాయల నుండి వలభయి రూపాయలు వరకు జరిమానా విధించి. జరిమానా చెల్లించని పక్షంలో ఒక నెల కటిన శిక్ష విధించారు.

జాతీయ ఆదాయం ద్రవ్య సరఫరా పెరుగుదల తీరు
—ఆర్ బి ఐ నివేదికలో సూచన

బొంబాయి, డిసంబరు 18 : కొత్త ప్రణాళిక ముసాయిదాలో, జాతీయ ఆదాయం వార్షిక సగటు పెరుగుదల రేటు 5 శాతంగా ఉండేటట్లు ఉద్దేశించబడినా, 1977—78 లో ఆరు శాతం పెరుగుదల సాధించబడింది. అయితే ఈ పెరుగుదల చేకూరుటంలో స్పష్టమైన అసమవ్యిత స్థితి, సమతూకం కాని స్థితి వ్యక్తం అవుతున్నదని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్. బి. ఐ.) వార్షిక నివేదికలో హెచ్చరించింది.

వర్తమాన ప్రణాళికలో నిగిలిన సంవత్సరాలలో ఈ రేటును నిలబెట్టుకోటంలో చిక్కులు ఎదురు కావచ్చునని ఇందుమూలముగా సూచించబడింది.

కరెన్సీ, ఆర్థిక విషయాలపై 1977 జులై నుంచి 1978 జూన్ వరకు కాలానికి సంబంధించిన యీ నివేదికలో ఆర్. బి. ఐ. 1977—78లో పెరుగుదల ముఖ్యంగా వ్యవసాయం ద్వారా చేకూరిందనీ, ఈ రికార్డు వ్యవసాయ ఉత్పత్తి కూడా వాతావరణ సానుకూల పరిస్థితుల వలన పెరిగిందనీ, పేర్కొన్నది.

ఇక ధరల పరిస్థితి సాధారణంగా సంతృప్తికరంగా ఉన్నది. అయితే యీ పెరుగుదల ఇంకా విస్తరించబడి, స్థిరీకరణ జరగటం ఆవశ్యకం అని నివేదిక పేర్కొన్నది.

ప్రస్తుత పరిస్థితిలో ముమ్మరంగు ఇబ్బందులు ఏర్పడే సూచనలు వ్యక్తం చేసే లక్షణాలు ఉన్నాయి.

డబ్బు సప్లయిలు పెరుగుదల చాలా హెచ్చుగా ఉండటం— సమీక్షా సంవత్సరంలో 18.4 శాతం, అంతకుముందు ఏడాది 16.6 శాతం— కొనసాగుతున్నది. వాస్తవజాతీయ ఆదాయంలో 5 శాతం వార్షికమైన పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని యీ పెరుగుదలను సమర్థించవలసి ఉంటుంది.

వినియోగదారుల స్థాయిలో ప్రయోజనం బాగా కనపడేట్లుగా టోకు ధరలలో తగ్గుదల మరింత ప్రస్ఫుటంగా, విస్తృతంగా నిలుకడగా ఉండటం అనేది ముఖ్యం కావచ్చు అని యీ నివేదికలో ఆర్. బి. ఐ. పేర్కొన్నది. టోకు ధరల సూచిలో తగ్గుదల వినియోగదారుల ధరలలో పూర్తిగా ప్రతిబింబించింది. ఇంతవరకు జరగలేదని నివేదిక పేర్కొన్నది.

పలువురు జనతా నేతలకు రైతు సమ్మేళనం ఆహ్వానాలు
మొరార్జీ, అద్వానీ ప్రభృతుల మినహాయింపు

న్యూఢిల్లీ, డిసంబరు 18 : డిసంబరు 23న ఢిల్లీలో జరగనున్న లక్షిణభారత కిసాన్ సమ్మేళనానికి జనతా అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్, 8మంది కేంద్రమంత్రులు, పార్టీలో నిమిత్తం లేకుండా ముఖ్యమంత్రులందరికి, ఆహ్వానాలు పంపబడ్డాయి.

ప్రధాని శ్రీ మొరార్జీ, శ్రీ జగజీవన్‌రాం, శ్రీ అద్వాని, శ్రీ హెచ్. ఎం. పటేల్, శ్రీ బహుగుణ, మరి ఐదుగురు పూర్వ సంస్థా కాంగ్రెసు సభ్యులైన మంత్రులకుఆహ్వానాలు పంపబడలేదు.

ఆహ్వానింపబడిన వారిలో శ్రీయుతులు బర్నాలా, వాజపేయీ, దండావతే, ఫెర

డా॥ చెన్నారెడ్డి క్షేమ సమాచారం

రాష్ట్రపతి సంజీవరెడ్డి-ఇందిరా గాంధి, అర్సుల పరామర్శ

హైదరాబాదు, డిసెంబరు 18: విమాన ప్రమాదంనుంచి దైవికంగా తప్పుకు బయటపడిన ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి క్షేమ సమాచారాన్ని రాష్ట్రపతి శ్రీ ఎన్. సంజీవరెడ్డి, కాంగ్రెసు (ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధి, కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్‌అర్స్ టెలిఫోను ద్వారా తెలుసుకున్నారు.

విమానాన్ని నడిపిన క్యాప్టెన్ జోసెఫ్‌ను రాష్ట్ర హోం మంత్రి శ్రీ ఎం. ఎ. హాషం అభినందించారు. సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రయాణికులను నిబ్బందిని రక్షించాడన్నారు.

ముఖ్యమంత్రికి గాయాలు చెప్పడానికి విమానాశ్రయానికి శ్రీ హాషం వెళ్లారు.

విమానం బయలుదేరి కొద్ది ఎత్తు లేచిందని, ఎడమను వంగిందని, మరుక్షణంలో ప్రమాదం జరిగిందని ఆయన అన్నారు.

ఢిల్లీలో ముఖ్యమంత్రుల సమావేశానికి పోదారు కావడానికి ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి నిన్న ప్రయాణం తలపెట్టారు. అయితే ఆ విమానం ప్రమాదంకు గురయింది.

——o.o——

ఇబ్రహింపట్నం అగ్ని బాధితులకు సహాయం

విజయవాడ, డిసెంబరు 18: ఇక్కడికి సమీపంలోని ఇబ్రహీం పట్టణంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైపోయిన 105 కుటుంబాల వారికి రు. 100 చొప్పున ఆర్థిక సహాయం, బియ్యం అందచేయబడినాయి. బాధితులైన ఆకుటుంబాల స్త్రీలకు సబ్‌కలెక్టరు కుమారి పూర్ణిమా రాఘవన్ చీరలు పంచి పెట్టారు.

రేవు, డాక్ కార్మికులకు మరింత మెరుగైన జీతాలు! ఇతర సదుపాయాలు

న్యూఢిల్లీ, డిశంబరు 18: రేవు, డాక్ కార్మికులకు ఇప్పుడు గతంలో కంటే మెరుగైన జీతాల స్కేళ్లు, మరికొన్ని సదుపాయాలు లభిస్తాయి.

వి విస్టిరియల్, స్కిల్డ్ గ్రేడ్లన సమానం చేయడం, రేవు కార్మిక బోర్డులకు చెందిన టిండల్ [పని రక్షణ ఉద్యోగులు] జీతాలలో అక్రమాలను సవరించడం, పెన్షన్ విధానాలను ఉదారవంతం చేయడం సెలవు [లీవ్ రూల్స్] వినియోగించుకుని వారికి అందుకు గాను డబ్బు చెల్లించడం మొదలైన సదుపాయాలు కల్పించడం జరుగుతుంది.

వీటిని అమలుజరపవలసిందిగా ప్రభుత్వం రేవు, డాక్ అధికారులకు ఉత్తర్వు జారీ చేసింది. ఈ ఉత్తర్వు వెంటనే అమలులోకి వచ్చింది.

భారత జాతీయ రేవు, డాక్ కార్మికుల సమాఖ్య, రేవు, డాక్ వాటర్ ఫ్రంట్ కార్మిక సమాఖ్య, వాటర్ ట్రాన్స్‌పోర్టు కార్మిక సమాఖ్య, బొంబాయి రేవు ట్రస్టు ఉద్యోగుల సంఘముల ప్రతినిధులతోనూ, ఆ తరువాత అఖిల భారత రేవు కార్మికుల సమాఖ్య, దాని అనుబంధ సంస్థల ప్రతినిధులతోనూ చర్చలు జరిపిన అనంతరం ఈ నిర్ణయాలు జరిగాయి.

రేవు, డాక్ కార్మికుల మిగతా కోరికలపై వాకా, రవాణా విషయాల మంత్రిత్వ శాఖ డిశంబరు 9, 20 తేదీలలో సమిష్టిగా నాలుగు సమాఖ్యల ప్రతినిధులతోనూ, బొంబాయి రేవు ట్రస్టు ఉద్యోగుల ప్రతినిధులతోనూ చర్చలు జరుపుతుంది.

ఈ నెల 15 వ తేదీన ఆంధ్రప్రదేశ్ గీత పనివారల సంఘం అధ్యక్షులు శ్రీ బి. ధర్మబిక్షం అధ్యక్షతన చెట్ల పన్ను పెంచిన ఆర్డినెన్సు మద్యనిషేధం విరమణకై సెక్రటేరియట్ గీతపనివారు ధర్నా జరిపిన దృశ్యం.

సి. బి. గుప్తా ప్రకటన

చరణ్‌సింగ్ జనతానుంచి విడిపోయి శ్రీమతి గాంధీతో చేతులు కలుపవచ్చు

అలహాబాదు డిసెంబరు 18: జనతా పార్టీ ఒకఫెడరల్ స్వభావంగల పార్టీగాను, కేంద్రంలోను రాష్ట్రాలలోను వున్న ప్రభుత్వాలు మిశ్రమ ప్రభుత్వాలుగాను చిత్రిస్తూ దేశియాంగకాశా మాజీమంత్రి శ్రీ చరణ్‌సింగ్ చేసిన ప్రకటనను జనతాపార్టి కోశాధికారి శ్రీ సి. బి. గుప్తా నేడు విమర్శించారు.

శ్రీ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ కాలిదళ్ ముస్లిం మజ్లిస్ మాదిరిగా బి. ఎల్. డి. పి. కి ప్రత్యేక ప్రతిపత్తి వుండాలని చరణ్‌సింగ్ కోరుతున్నారని కేంద్ర రాష్ట్రాల మంత్రి వర్గాలలో దాూషా పద్ధతిపై ప్రాతినిధ్యం కోరుతున్నారని అన్నారు.

జనతా పార్టితో బి. ఎల్. డి తెగత్రెంపులు చేసుకుంటుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా శ్రీ గుప్తా సమాధానమిస్తూ 'నేను జ్యోతిష్కుడిని కాను' అని చిక్కాకూగా అన్నారు.

కొద్ది సేపటి తర్వాత మళ్లీ ఇలా చెప్పారు: శ్రీ చరణ్‌సింగ్ గత రాజకీయ పనితనం అట్టి చూస్తే మీరుచేసిన ప్రశ్నను త్రోసి పుచ్చలేము.

బి. ఎల్. డి. తెగత్రెంపులు చేసుకున్నా. కేంద్రంలోను. రాష్ట్రాలలోనున్న జనతా పార్టీ ప్రభుత్వాలను అదిపడగొట్టలేదని గుప్తా పేర్కొన్నారు.

మరొక ప్రశ్నకు గుప్తా సమాధానమిస్తూ దేశంలోని ప్రస్తుత పరిస్థితులను పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే మధ్యంతర ఎన్నికలురావని చెప్పలేమని అన్నారు.

శ్రీ చరణసింగ్ ప్రస్తుత ప్రవర్తనబట్టి ఆయన శ్రీమతి ఇందిరాగాంధితో చేతులు కలిపే అవకాశాలు హెచ్చుగా కనబడుతున్నవని మరొక ప్రశ్నకు ఆయన బదులు చెప్పారు. శ్రీమతి గాంధిపై తీసుకొనబోయే చర్య గురించి ప్రశ్నించగా గుప్తా సమాధానమిస్తూ, లోక్‌సభను ప్రోరోగ్ చేసే అంతకాలం ఆమెను బహిష్కరించి జైళ్లలో పుంచాలని జనతా పార్టీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనదని, పార్టీ నిర్ణయాన్ని తాను కూడా బలపరచానని ఏ వ్యక్తి పట్టాటికి అతీత డుకాదన్నారు.

——o:o——

ఆసియా కీడలు: భారత మహిళకు స్వర్ణపతకం

బ్యాంకాక్, డిశంబరు 18: ఆసియా క్రీడలో నేడిక్కడ జరిగిన 800 మీటర్ల పరుగుపందెంలో భారత్‌కు చెందిన గీతాజట్టి స్వర్ణ పతకాన్ని సాధించింది. దీనితో భారత్‌కు వచ్చిన స్వర్ణపతకా సంఖ్య 8కి పెరిగింది. మధ్యాహ్నం జరిగిన పోటీలో భారత్‌కు నేడు ఒక రజత పతకం, ఒక కాంస్య పతకం కూడా లభించాయి.

విమదలాల్ నివేదిక

[1 వ పేజీ తరువాయి]

శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ రంగదాస్ విశ్వసనీయత మాత్రమే గాక, శ్రీ కాతయ్య, మరొక విజ్ఞప్తిదారుడు శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీల విశ్వసనీయత కూడా త్రివంగా అనుమానాస్పదమైనదని విమదలాల్ కమిషన్ పేర్కొన్నది. 1977 ఏప్రిల్ 6వ తేదీ విజ్ఞప్తి పత్రం అందించటంలో శ్రీ బాపూజీ అగ్రస్థానం వహించారు.

శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ రంగదాసు అఫిడవిట్‌పై అబద్ధపు ప్రకటనలు చేసినట్లు కనపడుతున్నది.

కమిషన్‌కు అధ్యక్షత వహించిన శ్రీ జె. ఆర్. విమదలాల్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పదవీవిరమణ చేసిన వ్యాయమూర్తి.

——o:o——

జైపూర్, డిసెంబరు 18: రూపవాస్ రిజర్వుడు అసెంబ్లీ ఉపఎన్నికలో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ దత్తారామ్ తన సమీప ప్రత్యర్థి ఇందిరాకాంగ్రెసు అభ్యర్థి శ్రీ బలవంతరామ్‌పై 15463 వోట్ల తేడాతో నోడించారు.

దక్షిణాసియాలో అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటు

పాక్ తీర్మానానికి సమితి ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబరు 18: దక్షిణాసియా అణ్వస్త్ర రహిత మండలం ఏర్పాటు కావాలని పాకిస్తాన్ చేసిన ప్రతిపాదనను సమితి సర్వ ప్రతినిధి సభ ఆమోదించింది.

ఈ ప్రతిపాదనను సమితి రాజకీయ ఉప సంఘం కొద్దిరోజులక్రితం ఆమోదించింది.

పాకిస్తాన్ ప్రతిపాదనను భారత దేశం రోగడ అడకపోర్కు గట్టిగా వ్యతిరేకించింది.

పాకిస్తాన్ తీర్మానానికి అనుకూలంగా 97, ప్రతికూలంగా రెండు వోట్లువచ్చాయి. ఇవి రెండు భారత్, భూటాన్‌లు. కాగా 37 దేశాలు వోటింగులో పాల్గొనలేదు.

వోటింగులో పాల్గొనని దేశాలలో అఫ్ఘనిస్థాన్, అల్జీరియా, ఇండోనీసియా, లావోస్, ఫ్రాన్సు, తూర్పుజర్మనీ, జాంబియా, క్యూబా, సింగపూర్, వియత్నాం, యుగోస్లావియా, రష్యా, తూర్పుయూరోపు, దేశాలు ఉన్నవి.

పాకిస్తాన్ తీర్మానంవల్ల దక్షిణాసియాలో శాంతి బలపడగలదని భావించి తాము అనుకూలంగా వోటు చేస్తున్నామని శ్రీలంక ప్రతినిధి శ్రీ బి. జె. పెర్నాండో ప్రకటించారు.

భారత్‌తో కూడా తాము స్నేహాన్ని వాంఛిస్తూనే ఉన్నామన్నారు.

పాకిస్తాన్ తీర్మానానికి అనుకూలంగా అమెరికా వోటు చేసింది.

భారత ప్రతినిధి రిశి 'జైపాల్ మాట్లాడుతూ, ఈ రకమైన ఒత్తిడి ఎందుకు తీసుకురావాలో తమకు అర్థం కావడంలేదు. అని, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే భారత్ వినియోగిస్తుందని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ సమితి లోనే ఉద్ఘాటించారని అన్నారు.

వోటింగ్‌లో పాల్గొనని దేశాలను శ్రీ జైపాల్ అభినందించారు.

అణ్వస్త్రరహిత మండలాలలో చేరడం చేరక పోవడమనేది ఆయా దేశాల వైఖరిపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు.

అణ్వస్త్రాలు లేకుండా ఉండవలసిన మండలం ఒక్క దక్షిణాసియా మాత్రమేకాదని, నార్డిక్, బాల్కన్, మధ్యధరా ప్రాంతం, ఆగ్నేయాసియా, జపాన్, దక్షిణ పసిఫిక్ మండలాలు కూడా ఏర్పడబడాలని జైపాల్ పేర్కొన్నారు.

తమ జాతీయ భద్రత ఏ విధంగా కాపాడబడాలో నిర్ణయించుకోవలసిన బాధ్యత ఆయా దేశాలపైనే ఉంటుందని కాని ఈ విధంగా ఐక్యరాజ్యసమితి తన అభిప్రాయాలను ఇతరులపై బలవంతంగా రుద్దడం అసంగతమని జైపాల్ అన్నారు.

కోరుకొండ ప్రాంతం సారా పాటలు

కోరుకొండ, డిసెంబరు 18: కోరుకొండ ఎక్సైజ్‌రేంజి ప్రాంతం సారా పాటలవల్ల 78—79లో గత సంవత్సరంకన్నా రు709 వేలు అదనంగా ఆదాయం లభిస్తోంది.

78—79 పాలనలో ఆదాయం రూ.24,61,392లు గతసంవత్సరం పాలనలో పాటల ఆదాయం రు 1752017—40.

CAREERS IN ENGINEERING

త్వరలో ప్రారంభించే ఈ క్రింది జాబ్ ఓరియంటెడ్ కోర్సులకు పెడ్.ఇ.టి అడ్మిషన్లు కోరుతున్నది.

1] ఏర్ ఫ్రేమ్ మెయింటెనెన్సు ఇంజనీరింగ్
2] డిప్లమో ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్
3] డిప్లమో ఇన్ బిల్డింగ్ టెక్నాలజీ
4] డిప్లమో ఇన్ ఏర్‌కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్
5] డిప్లమో ఇన్ రేడియో అండ్ టెలివిజన్ ఇంజనీరింగ్
6] డిప్లమో ఇన్ కామర్స్ & బిజినెస్ అడ్మినిస్ట్రేషన్

లభించు ఇతర కోర్సులు

A.M.I.E., A.M.Ae.S.I Grad. I.E.I.E., A.M.I Mech. E (all equivalent to B.E.)

పైన 1 దాకా మినహాయించి అన్ని కోర్సులకు పరిచయ ఈక్రింది పాలిటెక్నిక్ డిప్లమో కోర్సులు లభించును.

D.M.E., D.C.E., D.E.E., D.Com. & C.E.I. Part I & II

ప్రాస్పెక్టసుకు రు. 5 లను ఎం.ఒ./పి. ఒ. ద్వారా పంపండి.

The Director,
Hindustan Engineering Training Centre
Post Box No. 1306
St Thomas Mount
MADRAS . 600 016
Phone 432508

SWASTIK

సత్తుపల్లి ఉపఎన్నిక: జనతా అభ్యర్థి ఉపసంహరణ

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, డిసెంబరు 18: సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగే ఉపఎన్నికలో జనతా పార్టి అభ్యర్థిలోపాటు మరో అరుగురు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో ఎన్నికలు పోటీలో అయిదుగురు వున్నారు. జనతా అభ్యర్థి శ్రీ ఎమ్.ఉపేంద్రయ్య ఇందిరాకాంగ్రెస్ డమ్మీ శ్రీ బి. సోములు, శ్రీయుతులు డి. నారాయణ, వొ. చిన్నబసురెడ్డి, ఎం. అనంత రాములు, వొ. వెంకటేశ్వర్లు, కె. గురుమూర్తి [ఇండిపెండెంట్లు] తమ నామినేషన్లను ఉపసంహరించుకొన్నారు. పోటీలో శ్రీయుతులు ఎమ్. వెంకటరావు [ఇం] జి. మల్లారెడ్డి [ఇం] కె. వెంకటేశ్వరరావు, [ఇం.కాం] యు. సత్యం [ఇం] టి. కె.కోదండరామ్ [ఇం] వున్నారు.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ యు.సత్యంను జనతా పార్టీ బలపరుస్తున్నట్లు రాష్ట్ర జనతా పార్టీ అధ్యక్షులు శ్రీ ఎం. వి.ఎస్. సుబ్బరాజు నేడొక ప్రకటనలో తెలియ జేశారు.

పిఠాపురం లోక్‌సభా స్థానానికి 17 మంది పోటీ చేస్తున్నారు. శ్రీయుతులు గోవర్ధన్‌యాదవ్ [వి.తె.మహాసభ], డి.వి. ఎమ్. మూర్తి [ఇం] రాజబహదూర్‌గౌడ్ [కమ్యూ] బి ఆర్. చంద్రయ్య [ఇం] పి. పి. శేషశాస్త్రి [ఇం. కాం], శ్రీపతి టి. లక్ష్మీకాంతమ్మ [జనతా], ఇ. వి. పద్మనాభన్ [ఇం] కె కిష్టారి [ఇం] ఎమ్. ఎం. వానాపతి [ఇం]వింధా సుబ్బారావు [ఇం]ఎం. ఎమ్. జుమాగౌడ్ ఆర్ [ఇం] పాలమన్ [ఇం], ఎమ్. వి. జె. సోమేశ్వరరావు [ఇం], జి. కుమారస్వామి [ఇం] ధనరాజ్ [ఇం] మీర్జా మున్నావర్ ఆలీబేగ్ [ఇం], కాసు కృష్ణారెడ్డి [ఇం], పోటీలో వున్నారు.

సిద్దిపేట లోక్‌సభ స్థానానికి శ్రీయుతులు మన్నే బాలయ్య [ఇం] పి. పుల్లయ్య [ఇం],నందిపల్లయ్య[ఇం.కాం],పి. రామచంద్రరావు [జనతా] ఎం. జె. మాణిక్యరావు [ఇం] పోట చేస్తున్న వారిలో వున్నారు.

ధాన్యం మద్దతు ధరల పథకం కట్టుదిట్టంగా అమలుకు చర్య

— లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు 18: రాష్ట్రాలలో బియ్యం ధాన్యం మద్దతు ధరలకు ఏర్పాట్లను పటిష్టం చేయడానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ భానుప్రతాప్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

ఈ విషయమై తాము రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నామని ఆయన అన్నారు. తాము ఈవారాంభంలో రాష్ట్రాల ఆహార మంత్రుల సమావేశాన్ని తాము ఏర్పాటు చేశామని వివిధ రాష్ట్రాలను కూడా తాము సందర్శించామని ఆయన అన్నారు.

శ్రీ విజయభాస్కరరెడ్డి శ్రీ వి. అరుణాచలంలు అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధాన మిస్తూ పాత పాక్యూర్‌మెంట్ కొనుగోలు పద్ధతినుంచి మద్దతుధరల పద్ధతికి మార్పు చేయడంతో పని స్వరూపం మారిందని అన్నారు.

మద్దతుధర కార్యక్రమాలపాలు అత్యధిక సంఖ్యలో వున్న రైతులకు అందవలసి వుందని లోగడ పెద్ద రైతుల నుంచి నిర్బంధంగా సేకరణ జరిగేదని, ఆ కార్యక్రమం చాలా చిన్నదని ఆయన అన్నారు.

శ్రీ చిత్తబసు ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఆహార సంస్థ బియ్యం, ధాన్యం వాణిజ్య స్థాయిలో కొనుగోలు చేసే అవకాశాన్ని త్రోసిపుచ్చారు.

ఉత్పత్తిదారులకు సహాయపడేందుకువీలుగా ఈ నిర్ణయంలో మార్పు చేయాలని శ్రీ చిత్తబసు కోరారు.

తాజా సమాచారాన్ని బట్టి ఆహారసంస్థ ప్రస్తుత సీజన్‌లో 97.5వేల టన్నులబియ్యం, 18.7 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని మంత్రి చెప్పారు. ఆహారసంస్థ సరుకునిల్వ చేసే గిడ్డంగుల శక్తి ఈ ఏడాది నవంబర్ 1 నాటికి 211 లక్షల టన్నులని ఆయన చెప్పారు.

ప్రపంచబ్యాంకు సహాయంతో మరో36 లక్షల టన్నుల వేరకు నిల్వశక్తిగల గిడ్డంగులు నిర్మించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని. అది డిశంబరుగా పూర్తిలవుతుందని ఆయన చెప్పారు.

——o:o——

పాతబాకీ హత్యకేసు: నిందితులు విడుదల

[స్వకీయ విలేఖరి]

విజయవాడ, డిసెంబరు 18: పార్థసారథి కార్యదర్శి శ్రీరవుత్రవాగభూషణంపేదరుడు రవుత్రపోమయ్య పాతబాకీ అడిగాడనే కారణంగా, కాళిదాసుకోటయ్య, కాళిదాసు వెంకటరత్నం అనువారలు గత ఆగస్టు 28న ఇక్కడ పర్రేడ్డాడ మెయిన్‌రోడ్డులో చెరువుఒడ్డున మధ్యాహ్నం గం. 2—30లో నవయుగంలో గుద్ది చంపారన్న ప్రాసిక్యూషన్ కథనం సరిగారేదని, బిల్లాజడ్డి శ్రీ బి. రామారావు గారు వినని నిందితులిద్దరు నిర్దోషులుగా విడుదల చేస్తూ తీర్పు చెప్పారు.

నిందితుల తరపున శ్రీయుతులు ఎం.ఎస్. ఎల్. నరసింహారావు, కె. మణిభూషణరావు వాదించగా, ప్రాసిక్యూషన్ శ్రీ బి. గంగాధర్ ఎంవి. ఎల్. నరసింహారావు వాదించారు.

నాగార్జున 3 వ సంవత్సరం బి. ఎస్. సి. ఫలితాలు

నాగార్జునసాగర్, డిసెంబరు 18: నాగార్జున యూనివర్సిటీలో 1978 సెప్టెంబరు అక్టోబరు నెలల్లో జరుగుచున్న బి. ఎస్.సి.3వ సంవత్సరం పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల నెంబర్లు ఈ దిగువ ఇస్తున్నాము.

పార్ట్ 2 మరియు 3

ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు: 4193 4454 4823 5269 5698

ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణులు: 4218 19 4598 5167 68 5376

తృతీయశ్రేణి ఉత్తీర్ణులు: 4010 22 4211 12 4435 4579 90 96 97 4816 4978 80 85 95 5062 66 82 5161 65 5271 5347 49 52 53 72 74 75 5577 నుంచి 79 4685

ఏప్రిలు—1 లో ఉత్తీర్ణులు: 4002 04 04—ఎ 06 07 21 4191 92 96 4201—ఎ 03 04 07 07—ఎ 08 10 13 14 15—ఎ 16 4427 30 36 36—ఎ 45 47 52 53 53—ఎ 4576 77 82 83 87 4815 20 25 26 4977 79 86 87 92 5052 56 58 60 63 65 75 83 84 5159 60 63 66 69 5259 61 5348 58 59 64 నుంచి 66 69 71 73 5560 నుంచి 63 65 నుంచి 68 76 80 5664 65 69 72 73 79 5707 09 16 17

ఏప్రిలు—2 లో ఉత్తీర్ణులు: 4007 4191 92 98 4201 — ఎ 4207 ఎ 14 16 17 4433 36— ఎ 45 4576 నుంచి 78 80 84 86 88 4825 26 4979 5063 75 77 81 83 నుంచి 85 5166 69 5260 61 64 5565 70 72 76 5673 80 83 88 89 93 5701 05 15 16 18 19.

మెయిన్‌లో ఉత్తీర్ణులు: 4004 07 15 18 4191 92 4201 01—ఎ 07—ఎ 14 16 4433 45 5813 25 26 5063 73 75 77 84 5166 69 5255 59 60 61 5565 70 76 5673 5718.

——o:o——

బోట్‌క్లబ్ వద్ద నిషేధాజ్ఞలు; బాగ్రి నిరసన

న్యూఢిల్లీ, డిశంబరు 18: బోట్‌క్లబ్ మైదానానికి దారితీసే రహదారులలో144వ సెక్షన్‌ను విధించడంపట్ల జనతా సభ్యుడు శ్రీ మణిరాయ్‌బాగ్రి నేడు లోక్‌సభలో నిరసన తెలిపారు. బోట్‌క్లబ్ మైదానంలో డిశంబర్ 23న రైతు ప్రదర్శన జరగనున్నది. శ్రీచరణ్ సింగ్ జన్మదినోత్సవంనాడు శాంతియుతంగా సభ జరుపుకోనున్న రైతులకు ఈ నిషేధాజ్ఞల విధింపు ద్వారా చాలా అన్యాయం చేస్తున్నారని శ్రీ బాగ్రి అన్నారు.

పాత్రికేయ ప్రతినిధి

శ్రీమతి గాంధి పై చర్య సమస్య : లోక్‌సభలో చర్చ

[1 వ పేజీతరువాయి]

సమయం రాజకీయ ప్రయోజనాలను నాడదన్ని అనుసరించరాదు అన్నారు శ్రీ సుబ్రహ్మణ్యం.

బహిష్కరించే హక్కులేదు స్టెఫెన్

శ్రీమతి గాంధిని సభనుండి బహిష్కరించే హక్కు రాజ్యాంగరీత్యా లేదని ప్రతిపక్ష నాయకులు శ్రీ స్టెఫెన్ సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉదహరిస్తూ నేడు వాదించారు.

ఎయిటినాథ్ నిర్ణయాలను ఈ సభ తలయొగ్గజాలదని జనతా సభ్యులు శ్రీ ఎస్.ఎస్. మిశ్రా వాదించారు. శ్రీ స్టెఫెన్ ప్రస్తావించిన హైకోర్టుతీర్పు కేవలం సలహాపాయమే అన్నారు శ్రీ మిశ్రా.

శ్రీ మిశ్రా శ్రీ సుబ్రహ్మణ్యం వాదాలను ఖండిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యానికి తాము కోరేదేమిటో తెలుసుగాని అదివ్యక్తం చేయడం తెలియలేదన్నారు. అయితే ఈ తీర్మానం సభానాయకుడు ప్రతిపాదించింది సమయ నిర్బంధంగా సంప్రదించిఉండవలసింది అని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నదానిలో కొంత అర్థం ఉందని అన్నారు శ్రీ మిశ్రా. కాంగ్రెసు(ఐ) సభ్యులు శ్రీ జనార్దనపూజారి తీర్మానాన్నివ్యతిరేకించారు.

అభ్యంతరాల త్రోసివేత

ఎమర్జెన్సీ శ్రీ హెగ్డే అభ్యంతరాలన్నిటిని త్రోసిపుచ్చుతూ ఈ అంశం సభ ముందున్నదనే నిశ్చయం. ఏమి నిర్ణయం చేయాలనేది మీ ఇష్టం. ఇందిరా న్యాయకాంక్ష అంతా నిర్ణయం న్యాయస్థానాల అధినం అన్నారు.

మరి మీరన్నదెందుకిక్కడ అని శ్రీ పి. గి. సాధే ప్రశ్నించగా శ్రీ హెగ్డే సభాపతి పాయింట్స్ ఆఫ్ ఆర్డర్‌పై నిర్ణయాలిస్తారని, న్యాయకాంక్ష అంశాలను న్యాయ స్థానాలు నిర్ణయిస్తాయని అన్నారు.

శ్రీ మొరార్జీ తీర్మానం సమిష్టి విజ్ఞతకు ప్రతిబింబం అవునోకాదో సభా నిర్ణయం తీసుకోవడంతో వ్యక్తమవుతుందని, ఇది సమిష్టి విజ్ఞత అవునోకాదో ముందే తాము నిర్ణయించే అధికారాన్ని పైన తీసుకొనజాలమన్నారు శ్రీ హెగ్డే. ఇందలి రాజకీయ అంశాల బాధ్యతను కూడా తమపై తీసుకొనజాలమన్నారు శ్రీ హెగ్డే.

ఒక వ్యక్తిని సభనుండి బహిష్కరించే హక్కు లేదనిచెబితే నిర్ణయించే అధికారం కూడా సభకులేదని కాదని శ్రీ హెగ్డే అన్నారు.

బ్యాంకుల సిబ్బందితో పాటు ఆఫీసర్లు కూడా ఆందోళన

విజయవాడ, డిసెంబరు 18: బ్యాంకులలో సిబ్బంది సహాయనిరాకరణ మరింత తీవ్రమైంది. గుమాస్తాల పనులను చెయ్యరాదని బ్యాంకు ఆఫీసర్లు కూడా నిర్ణయించుకున్నారు. 16వ తేదీ నుంచి క్లియరెన్సు వ్యవహారాలు పూర్తిగా నిలిపివేశారు.

బిల్లులు, డ్రాఫ్ట్, మారక వర్తకకుల ఇతర వర్గాల ప్రజలు చాలా ఇబ్బందికి కష్టానికి గురవుతున్నారు. 28, 29 సిబ్బంది సమ్మె చేస్తారు. ఆఫీసర్లు కూడా 28వ ప్రదర్శనలు 29వ సమ్మె చేస్తారు.

కరువుభత్యం విషయంలో ప్రస్తుత పద్ధతినే కొనసాగించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

భూతలింగం కమిటి సిఫార్సుల మేరకు, ఆఫీసర్ల విషయంలో పిళ్లై కమిటి సిఫార్సుల మేరకు మూల వేతనం పెరిగిన కొద్దీ కరువు భత్యం తగ్గాలని బ్యాంకర్లు పట్టుబడుతున్నారు.

ఉద్యోగుల సంఘాలు కరువు భత్యం చెల్లింపు విషయంలో తమ కోర్కెను కనీసం స్థాయికి కుదించి నప్పటికీ యాజమాన్యంతో జరిగిన చర్చలు ఫలించలేదు. దానితో సిబ్బంది ఆందోళనకు ప్రారంభించారు. ఎ.బి. ఇ.ఏ, ఎ. ఎస్. బి. ఇ. సి. ఆందోళనకు పిలుపునిచ్చాయి.

పిళ్లై కమిటి సిఫార్సులు ఏకపక్ష అమలుపై వ్యతిరేకంగా బ్యాంకు ఆఫీసర్లు 1975 నుంచి ఆందోళన చేస్తూ, 77 సెప్టెంబరు 27 న ఒక రోజు సమ్మె చేశారు. 78 జనవరిలో ప్రారంభించిన చర్చలు ఫలించలేదు. దానితో యీ 29 న సమ్మె చేయాలని ఆఫీసర్ల కాన్ఫెడరేషన్ పిలుపు నిచ్చింది.

ద్వికక్ష చర్చలు వెంటనే ఫలప్రదంగా ముగించాలని, అంగీకృత అంశాలను తిరుగతోడరాదని, ధరల పెరుగుదలకు అనుగుణంగా కరువుభత్యం సూచి పెరుగుదలను సస్తుతం అమలులో ఉన్న న్యూట్రలైజేషన్ యథాతథంగా కొనసాగాలని, గరిష్ట పరిమితిని తొలగించి బోనస్ పాక్కు కల్పిస్తూ, బోనస్ పై చర్చలకు అవకాశం కల్పించాలని సిబ్బంది కోరుతున్నారు.

ఇందిరా కాంగ్రెసు వాదుల అరెస్టు

[1 వ పేజీ తరువాయి]

బాష్పవాయువును ప్రయోగించారు.

ప్రదర్శనలో దాదాపు వెయ్యిమందిపాల్గొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధిపై పార్లమెంటు తీసుకోదలచిన చర్యను ఖండిస్తూ ఈ ప్రదర్శన జరిపారు. ప్రదర్శనలు సాగుతు గుండుసు కాల్చారు. ఇందిరాకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సుభతా ముఖర్జీ సహా 200 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

పంజాబ్ ముఖ్యమంత్రి గది ఆక్రమణ

చండిఘర్, డిసెంబరు 18: శ్రీమతి ఇందిరాగాంధి పై చర్యను నిరసిస్తూ యువజన ఇందిరాకాంగ్రెస్ కార్యకర్తలుసోమవారం పెద్ద ప్రదర్శన జరిపి, హర్యానా, పంజాబ్ సచివాలయాల భవనాలలో ప్రవేశించి పంజాబ్ ముఖ్యమంత్రి గిరిని ఆక్రమించుకొన్నారు. పంజాబ్ శాసనసభ్యుడు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడుఅయిన శ్రీ కృష్ణజిత్‌బరార్‌ను పంజాబ్ కొత్త ముఖ్యమంత్రిగా వారు ప్రకటించారు. దీనిలో కొద్ది నిముషాల సేపు పంజాబ్ పరిపాలనా వ్యవస్థ ప్రదర్శకుల స్వాధీనంలోనున్నట్లయింది. పోలీసులు వచ్చి లాఠీ ఛార్జి జరిపి, ప్రదర్శకులను చెదరుకు గెంటివేశారు.

అంతకు పూర్వము యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రధాన మంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టారు. తర్వాత సచివాలయంలో ప్రవేశించి లాఠీలను, విద్యుద్దీపాలను చిన్నాభిన్నం చేశారు.

No. P-11011/6/78-WPC

భారత ప్రభుత్వము

మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్స్

సర్దార్ పటేల్ భవన్, పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ—110001.

తేది. 27—11—1978

వైర్లెస్ ఆపరేటర్ల కొరకు ప్రొఫిషియన్సీ సర్టిఫికేటు

ప్రకటన

ఇండియన్ వైర్‌లెస్ టెలిగ్రాఫి (కమర్షియల్ రేడియో ఆపరేటర్) సర్టిఫికేటులన్ (ప్రొఫిషియన్సీ మరియు వైర్‌లెస్ టెలిగ్రాఫి నడుపుటకై లైసెన్సు) నిబంధనలు, 1954, క్రింద వైర్‌లెస్ టెలిగ్రాఫి టెలిఫోనిలో వివిధ తరగతులు/ తెగల (ప్రొఫిషియన్సీ) సర్టిఫికేటులనిచ్చుటకై మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్స్ (వైర్‌లెస్ ప్లానింగ్ & కోఆర్డినేషన్ విభాగం) పరీక్ష జరుపనున్నది. ఈ పరీక్ష ఈ క్రింది విధంగా జరుగును.

పారంభమగు తేది

కేంద్రము	మొదటి తరగతి			రెండవ తరగతి			ప్రత్యేకతరగతి		
	పార్ట్ I	పార్ట్ II & III		పార్ట్ I	పార్ట్ II	పార్ట్ III	పార్ట్ II	పార్ట్ III	
న్యూఢిల్లీ సెం

గంటల పంచాంగం

శ్రీకాయుక్త నామసం. మార్గశీర్ష బ. పంచమి మంగళవారం

1978 సం. డిసెంబరు 19 మంగళవారం. మంగళ: బ. పంచమి: తె 5.28, ఆశ్రే. రా. 8.59 వర్జ్యం: సా. 8.19 మొదలు 10.07 వరకు.

1978 సం డిసెంబర 20 బుధవారం బుధ: బ. షష్ఠి: 34.00 ఉషః రా. 12.03 వర్జ్యం: సా. 10 31 మొదలు 12 19 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
1938 - 1972

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన
పరపరి యప్రియమతన మవనబునకగుదా
వొరులకు నవి పేయకునికి
పరాభవము పరమధర్మపథములకెల్లన్
(సుమతిశతకము)

శ్రీకాయుక్త నామసం. మార్గశీర్ష బ. పంచమి మంగళవారం

ఘోర ప్రమాదం

హైదరాబాదు నుంచి న్యూఢిల్లీకి బయలుదేరిన బోయింగ్ విమానం ప్రమాదానికి గురికావటం, తరువాత తగలపడిపోవటం, అందులోని వారంతా చిన్నగాయాలతో మాత్రం తప్పించుకొనటం నమ్మశక్యం కాని ఉదంతంగా ఉంటుంది. విమానం కాబట్టి అందులో ప్రముఖులు అనేకులు ఉండటం సహజం. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించినంతవరకు అతి ప్రముఖులే విమానం ఎక్కారు. అదృష్టవశాత్తు అందరూ ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. ముఖ్యమంత్రి డాక్టరు మర్రి చెన్నారెడ్డి అందరూ దైవకృప వలన తప్పించుకున్నారన్నారు. ఇంత పెద్ద ప్రమాదం నుంచి వీరందరూ సురక్షితంగా బయటపడినందుకు సంతోషించాలి. విమాన ప్రయాణంతో ఎటువంటి సంబంధమూ లేని ఒక తల్లీ కొడుకు గడ్డి కోసుకుంటూ ఉండగా తాకిడికి మరణించారు. ఈ ఉదంతం అన్ని విధాలుగానూ సుఖాంతంగా ముగియకుండా చేసిన సంఘటన ఇదొకటి. చనిపోయినవారు ఒక ఉద్యోగి భార్య, కుమారుడు అని తెలుస్తోంది. ఇంత తెరిపిలోనూ ఈ విషాదకరమయిన సంఘటనకి అందరూ తమ సానుభూతిని తెలుపుదాని మీద దర్యాప్తు జరగక తప్పదు. లోపాలు ఎవయినా ఉంటే అవి అతి త్వరలో సర్దుబాటు కాగలవని ఆశించాలి.

చరణ్ సింగ్ కొత్త సూచన

మాజీ కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ చరణసింగ్ చేసిన తాజా సూచన నిజానికి ఆశ్చర్యం కలిగించనక్కరలేదు. కాంగ్రెసు పార్టీనే ఎందరో — అది రాజకీయ వక్షం కాదు, ఉద్యమం అనేవారు. పక్కనవారికంటే అత్యధికంగా పలుకుబడి, పేరు కల నాయకులు ఉన్నంతకాలం కాంగ్రెసులో చీలికలు అంతగా కనిపించేవి కావు. శ్రీమతి గాంధీ ఐకమత్యం సమస్యని విధేయత సమస్యగా మార్చటానికి ప్రయత్నించారు. ఈ ప్రయత్నంలో ఆమెకి విజయం చేకూరినప్పటికీ పార్టీ నాశనం అయిపోయింది. జనతా పార్టీలో ఉన్నవారిలో అధిక శాతం వారు విధేయతకి లేదా క్రమశిక్షణకి అలవాటుపడినవారుకారు. ఇప్పటి కల్లోల పరిస్థితులలో వారు కలిసికట్టుగా పనిచెయ్యలేకపోవటంలో ఆశ్చర్యం ఏమీ లేదు. అయితే శ్రీ చరణసింగ్ కేవలం క్రమశిక్షణ లేదా విధేయత కొరవడిన వ్యక్తి కాదు. ఆయనకి ప్రధాన మంత్రి పదవి దక్కకపోవటమే భారతీయ లోకదళం సమస్యలలో ప్రధానమయినదని అనిపిస్తుంది. ఈ సమస్యని ప్రధానమంత్రి శ్రీ దేశాయి కూడా కొంత తీవ్రతరం చేసి ఉండవచ్చు. కాని కొన్ని నెలలుగా జరిగినదాని నంతటినీ పరిశీలించి చూసినట్లయితే శ్రీ చరణసింగ్ తమ బలం అంచనాల ప్రకారం వైఖరులని మార్చుకుంటూ వచ్చారని తోస్తుంది. ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో ఆయన నిర్వహిస్తూ వచ్చిన పాత్ర శ్రీ చరణసింగ్ సర్దుబాటులకి అతీతులు కారని నిరూపిస్తుంది. ఆయన పార్టీ పదవులకి రాజీనామా చేస్తూ కేంద్రమంత్రిగానే ఉండిపోయారు. ఉద్యోగంలోనుంచి తొలగించబడిన తరువాత కూడా శ్రీ దేశాయితో బేరాలు జరుపుతూనే వచ్చారు. ఇప్పుడు కూడా ఆయన జనతాని పూర్తిగా వదిలివెళ్లిపోతారంటే నమ్మని వారు ఎందరో ఉన్నారు. జనతా పార్టీ నాయకులు రాజకీయంగా ప్రాయోపవేశం చేస్తున్నారన్న అనుమానం ఎందరికో కలుగుతూ ఉంటుంది. అనుమానం నిజం కాదని నిరూపించే బాధ్యత ఈ కొనాలి హైదరాబాదులో జరిగిన నాయకుల మీద ఉంది.

యూనివర్శిటీలో విషమ పరిస్థితి - కొన్ని కారణాలు

ప్రాంతాలకు అధ్యాపకుల మీదనో, కళాశాలల అధ్యాపకుల మీదనో విద్యార్థులు దాడి చేసిన సంఘటనలు ఎన్నో విన్నాం. కొన్ని స్వయంగా చూశాం. కాని, యూనివర్శిటీ కాలేజి ఆఫ్ సైన్స్ అధ్యాపకుల మీద ఇంతకు మునుపెప్పుడూ జరగని దురుసుగా కనుపించిన దాడి సంవత్సరం 8 వ తేదీ [బుధవారం] నుంచీ జరిగింది. గుర్తు తెలియని ఎనిమిది ఎంది వ్యక్తులు, ఫిజిక్సు, జియాలజీ, బయో కెమిస్ట్రీలకు చెందిన హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటులను పిడికిలి పోట్లతో కాలి చెప్పులతో గాయపరిచారు. అడ్డు పోయిన ఎనిమిదిమంది స్టాఫ్ మెంబర్లను కూడా తీవ్రంగా కొట్టారు. వాళ్ళను నట్టుకోవాలని ప్రయత్నించిన విద్యార్థులను రాళ్ళు విసరుతామని, కత్తులతో పొడిచేస్తాం అని బెదిరించడంతో విద్యార్థులు తమ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. కొన్నాళ్ళ పాటు అందరి దృష్టిలో చులకనై పోయిన ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని, శ్రీ జగన్మోహన్‌రెడ్డి [గారు] తాము వైస్ ఛాన్సలర్‌గా పని చేసిన మూడేళ్ళ కాలంలో యూనివర్శిటీలో విద్యావిమర్శాలను మెరుగు పరచడమే గాక, ప్రతి ఒక్కరూ గర్వించే విధంగా విద్యార్థులలో క్రమ శిక్షణ పెంపొందించి చేశారు. నిస్వార్థమైన అతని సేవకు నాటి 'అత్యవసర పరిస్థితి', ఉద్యోగస్థులచే, ప్రజలచే సమున్నతమైన పరిపాలకునిగా పేరుగాంచిన శ్రీ జలగం వెంగళరావు సహకారా లెంతగానో తోడ్పడ్డాయనక తప్పదు. యూనివర్శిటీలో ప్రస్తుతం జరిగే అక్రమాలను పలువారి దృష్టికి తీసుకు వచ్చారు కాని ప్రయోజనం కలిగేట్లుగా లేజిసినించింది.

విద్యార్థుల దాడిని తీవ్రంగా విరసిస్తూ కొందరు ప్రొఫెసర్లు, హాస్టల్ వార్డెన్స్ తమను బాధ్యతల నుండి తొలగించమని సింధిగా రాజీనామాలను సమర్పించారు. బోధనా విషయాల్లో తప్ప మరే విషయంలో మేము జోక్యంకల్గించుకోబోమని తమ రాజీనామా పత్రాలలో వ్యక్తపరచారు. "తమ పదవులు ఎటు పోనీ దీమాలోనే ఈ రాజీనామాల తతంగమంతా" అని పెక్కు మంది విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. వైస్ ఛాన్సలర్ వారి వారి రాజీనామాలను ఆమోదిస్తే గాని అసలు రంగు బయట పడుతుంది. [కాని వైస్ ఛాన్సలర్ రాజీనామాలను ఆమోదించడన్న సంగతి అందరికీ తెలుసు] దోషులను కఠినంగా శిక్షించాలని సి. సి. కి విజ్ఞప్తి చేస్తూ, ఈ టర్మ్‌కు ఆఖరు రోజైన 10వ తేదీనాడు అధ్యాపక బృందమంతా కాలేజికి హాజరవలేదు.

ఉస్మానియా యూనివర్శిటీలో ఎప్పుడూ జరగని, ఎవ్వరూ ఊహించనంతటి ఈ దాడికి క్రింది అంశాలు ముఖ్య కారణాలని విద్యార్థులు, కొందరు అధ్యాపకులు భావిస్తున్నారు.

1. తమ ప్రాంతానికి, తమ కులానికి సంబంధించిన విద్యార్థులకు కొందరు ప్రొఫెసర్లు, రీడర్లు ప్రతి విషయంలో ప్రాధాన్యత నిస్తున్నారు.

2. మార్కుల వెరిఫికేషన్‌లో నిమిత్తం లేకుండానే 'స్పెషలైజేషన్' సబ్జెక్టులలో మంచి కోర్సులకు తమకు అనుకూలాంగా వున్న విద్యార్థులకే అవకాశం కల్పిస్తున్నారు.

3. ముఖ్యంగా షెడ్యూల్డు జాతికి చెందిన విద్యార్థులంటేనే అధ్యాపకులు కొందరు వాళ్ళను అణగద్రొక్కాలని ప్రయత్నిస్తున్నారు.

4. యం. ఫిల్. కోర్సులో, రిసెర్చ్‌లో చేరు కోజడే కొందరు విద్యార్థుల్లో ఎక్కువ శాతం కొందరు ప్రొఫెసర్ల ప్రాంతీయ ప్రయోజనాలకు పనికి వస్తారని కాబట్టి వారిని ఉద్యోగానికి ఎంపిక చేస్తారని ఆశపడ్డారు. అర్హత లేని విద్యార్థికి ఉద్యోగం ఇస్తుంటే తమ నిరుద్యోగిగా మారగలమా? అతని పృష్ఠభాగంలో అల్లరల్లోనున్నా వుంటుంది?

5. నాలుగైదేళ్ళ రిసెర్చ్ కాలంలో రిసెర్చ్ స్కాలర్లు ప్రయోగశాలలో గడిపే టైం కన్నా ప్రొఫెసర్ గారింట్లో కాలమే ఎక్కువ. దేశ్ల సాటు రిసెర్చ్ అన్నీ కాగితం మీద రాతలలో పరిమిత మవుతున్నాయి గాని ప్రయోగాత్మకంగా సమర్థించుకునేటట్లుగా దేన్ని కూడా దాఖలు చేట్‌లు పుచ్చుకున్నవారు కనుగొనటం లేదు.

6. రిసెర్చి చేస్తే డాక్టరేట్ సంపాదించవచ్చని, దానితో పాటు యు.జి.సి. స్కేలు పొందవచ్చుననే ఆశ తప్ప, నా సబ్జెక్టులో చేసు క్రొత్తవి కనిపెట్టాలనే భావన పుట్టని వాళ్ళు అంతగా కనిపించరు.

7. క్లాసుల్లో కాగితాల మీద రాసుకొచ్చిన పాఠాల్ని కొందరు చెప్తుతుంటారు. తమ కిచ్చిన విద్యార్థిపైనా అర్థం కాలేదంటే ఎక్కడర్థం కాలేదని దబాయిస్తారు. [అదే ఆడ పిల్లలడిగితే ఎంతో శ్రద్ధగా చెబుతున్నారు.] ఎక్స్‌ట్రర్నల్ ఎగ్జామినర్లున్నప్పటికీ మార్కులను నీళ్ళ ఇష్టమొచ్చినట్లు వేస్తున్నారు. కనీకొద్దీ ఎందరినో తక్కువ మార్కులలో పాస్ చేస్తున్నారు.

8. ఈ మధ్యనే ఏర్పడ్డ ఇరవై ఒక్కమంది భాషీలలో ఇద్దరిద్దుమందిని ఒక ప్రాంతం వారిని నిలుపుకొని ఇద్దరిని మాత్రం ఉస్మానియా ప్రాంతం వారిని నియమించారట. ఇక్కడే పుట్టి, ఇక్కడే చెరిగి, ఇక్కడే చదివిన ఏ విద్యార్థి మాత్రం పర ప్రాంతపు అర్హతలేని విద్యార్థికి ఉద్యోగం ఇస్తుంటే తమ నిరుద్యోగిగా మారగలమా? అతని పృష్ఠభాగంలో అల్లరల్లోనున్నా వుంటుంది?

9. ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూకు హాజరైన విద్యార్థులను పేరు, ప్రాంత పేరిట సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలేవీ అడక్కుండా వెళ్ళిపుచ్చినారట కొందరు యింటర్వ్యూ కమిటీ సభ్యులు [అంటే ప్రొఫెసర్లు]

10. కాలేజికి సంబంధించిన హాస్టళ్ళ పరిస్థితి మరీ శోచనీయం. వార్డెన్లనుని చెప్పుకుంటూ యూనివర్శిటీ క్వార్టర్లలో వుండే అధ్యాపకులున్నారు. కాని, విద్యార్థుల సమస్యలను పట్టించుకునే దిక్కు ఎవ్వరూ లేరు. మెస్ మేనేజ్‌మెంట్ చేసే కేటరర్కు, కొందరు పెద్దలే అనిపించిన అధికార్లే, అధికారులే కరువైనారా? డైనింగ్ హాల్‌లు పశువుల పాకలకన్న అధ్వాన్నంగా వున్నాయి. పరిశుభ్రత మృగ్యం. అధిక మొత్తంలో విద్యార్థులు మెస్‌లో భోజనం చేస్తున్నప్పటికీ మెస్ బిల్లు సూటనలెత్తి దాదాపు వస్తుంది. లిండి గురించి చెప్పాల్సొస్తే గడ్డికన్నా అధ్వాన్నం.

ఇలా వ్రాసుకుంటూ పోతే మరెన్నో వున్నాయి..... తప్పు అధ్యాపకుల్లోవుంది. విద్యార్థుల్లోనూ వుంది. ఏది ఏమైనా సమస్యలన్నింటినీ పరిష్కరించాలసిన బాధ్యత, విశ్వవిద్యాలయాన్ని రాజకీయాల కతీతంగా కుల, ప్రాంతీయ విభేదాలకెంతో దూరంగా వుండేలా చేయాల్సిన బాధ్యత పంచారి మీద యున్నది. అప్పుడే మన 'ఉస్మానియా విశ్వవిద్యాలయం పరువు' అంటే మన తెలుగు జాతి పరువు నలుగురిలో నవ్వుల పాలు గాకుండా వుంటుంది. . .

— కొల్లు రంగారావు.

లేఖలు

ఆర్. ఎస్. ఎస్

ఆర్యా, ఈ మధ్య తరచుగా పత్రికలలో ఆర్. ఎస్. ఎస్. ను గురించి రావడం జరుగుతోంది. యీ దాడిలో కొందరు జనతాపార్టీ నాయకులు కూడా ఉండడం వారికి ఏమీ రాజకీయ పరిజ్ఞానం లేకపోవడాన్ని సూచిస్తోంది.

ఆర్. ఎస్. ఎస్. గత 54 సం.లుగా హిందూ సమాజ సంఘటనకు తన యావత్ శక్తిని వినియోగిస్తోంది. అయితే యీ సందర్భంలో మత విద్వేషాన్ని రెచ్చగొట్టే శక్తులను సంఘం దూరంగా ఉంచుతోంది. గతంలో అనేక మంది సంఘాన్ని మతోన్మాద సంస్థగా నిర్మించారు. వారే నేడు నిజాన్ని తెలుసుకొని సంఘం సిద్ధాంతంలోగల అవున్నత్యాన్ని గుర్తించారు. ఒక జాతీయులను సంఘటితం చేయడమే మరియొక జాతివారిని కించపరచడంగాని, వారిపై ద్వేషాన్ని రెచ్చగొట్టడం కాని కాదని గుర్తు చేసుకోవాలి. ఇది గమనించకుండా రాజకీయ నాయకులు తమ రాజకీయ ప్రాబల్యంకోసం సంఘంపై బురద జల్లడం జరుగుతోంది.

ఆర్. ఎస్. ఎస్. లేనిదే భారతజాతి మనుగడలేదు. భారతీయులను నిత్యం జాగృతం చేస్తూ, ఆపదలు వచ్చినప్పుడు ప్రభుత్వానికి అన్ని అండదండలను అందించే సంఘాన్ని అప్రతిష్టపాలు చెయ్యాలనే తలంపు దేశానికే హానికరం.

నేటి నాయకులంతా ఇందిరా గాంధీ ఇచ్చిన "హస్తం"లో చిక్కుకొని బయటపడలేని స్థితిలో ఉన్నప్పుడు ఆర్. ఎస్. ఎస్. కార్యకర్తలు తమ రహస్య యంత్రాంగం ద్వారా ప్రజలకు జరుగుతున్న వాస్తవాలను తెలియజేసి ప్రజలను శాంతియుత పోరాటానికి సన్నద్ధం చేశారు. అనేక మంది కార్యకర్తలు ధన, మాన ప్రాణాలను తమ భార్యాబిడ్డలకు పట్టబోయేగతిని కూడ లెక్కచేయక సత్యాగ్రహం చేసి జైళ్లకు వెళ్లారు. జయప్రకాష్, కృపలాని, మొరార్జీ, చంద్రశేఖర్‌వంటి నాయకులు సంఘంసేవని గుర్తించారు. కాబట్టే వారు సంఘాన్ని సమర్థిస్తున్నారు. ఏ మాత్రం విజ్ఞతలేని రాజకీయ నాయకులు తమ స్వలాభాలకోసం సంఘంపై బురద జల్లడం సిగ్గుచేటు.

ఆర్. ఎస్. ఎస్. మస్లింలకు కాని, ఇతర మతస్థులకు కాని వ్యతిరేకికారు. ఇది ఆయా మతాల నాయకులు కూడా గమనించాలి. ప్రజలు, పత్రికలు ఇప్పుడు గుడ్డిగా అనుసరించే స్థితిలోలేరు. ఏది సత్యమో ఏది అసత్యమో గమనిస్తున్నారు. సంఘం కార్యలక్ష్యం ఏమిటో, అది చేస్తున్న పని ఏమిటో అందరకు తెలిసినదే, కనుక ఇకనైనా రాజకీయ నాయకులు తమ దాడిని ఆపితే బాగుంటుంది.

ఎక్కడ మత ఘర్షణ జరిగినా దాన్ని సంఘానికి ఆపాదించడం పరిపాటి అయిపోయింది. కాని దర్యాప్తు సంఘాల నివేదికలను పరిశీలిస్తే యీ మత సంఘర్షణలతో సంఘానికి సంబంధం లేదని విదితమయ్యింది.

పి. అచ్యుత రామారావు, అధ్యక్షుడు, రాష్ట్ర విద్యార్థి యువజన పరిషత్, డాబా గార్డెన్స్, విశాఖ—4.

కోరిక

ఆర్యా, భారతదేశంలో జనతా, కాంగ్రెస్ (ఐ) లకు వ్యతిరేకంగా తృతీయ పార్టీ పక్ష ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేయుటకు మార్క్సిస్టుపార్టీ అవరోధం అని కమ్యూనిస్టు పార్టీ నాయకులు పదే పదే చెబుతున్నారు. వారి ఇందిరా కాంగ్రెస్ వ్యతిరేకత ఎంత వాస్తవమైనదో చిక్కమగలూరు ఎన్నిక ఫలితం వెలువడిన వెంటనే వారి పార్టీ చైర్మన్ శ్రీ డాంగే గారు శ్రీమతి గాంధి విజయానికి హర్షం వెలుబుచ్చుతూ శ్రీ నంబూద్రిపాద్, శ్రీ ఫెర్నాండెజ్‌లకు సంతాప సందేశాలు పంపారు. కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ఇంత వరకు ఆ ప్రకటనను ఖండించలేదు. ఇది వారిభటిండా తీర్మానానికి పూర్తిగా విరుద్ధం. మొహిత్‌సేన్‌గారి సిద్ధాంత చర్చ, రాజేశ్వరరావుగారి గావుకేకలు ప్రజలను మోసగించడానికి ఉపయోగపడతాయే తప్ప తృతీయ ప్రత్యామ్నాయాన్ని నిర్మించే వారి సరసన వుండే అర్హత కమ్యూనిస్టు నాయకులు కోల్పోయారు. వారికి వాస్తవంగా తృతీయ ప్రత్యామ్నాయాన్ని ఏర్పరచాలని ఆసక్తివుంటే పార్టీ నిర్ణయాన్ని బహిరంగంగా వుల్లంఘించి డాంగే గారిపై క్రమశిక్షణ చర్య తీసుకొని ప్రజలకు క్షమాపణ చెప్పుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. అలా కాకుండా డాంగేగార్కి ఆ పార్టీలో వున్న పలుకుబడిని లొంగిపోయి నాయకత్వం ఉపేక్షాభావాన్ని ప్రదర్శించితే తృతీయ ప్రత్యామ్నాయాన్ని గురించి మాట్లాడే హక్కు వారికిలేదని ఎంత తొందరగా గుర్తించితే అంతమంచిది.

కులము కొలత !

ఆర్యా! ఆంధ్రపత్రిక నవంబరు 16 "కర్తలెవరు" అను ఎం. ఎస్. ఆచార్య ముప్పాళ్ల వారి లేఖ చదివాను. ఈ లేఖ వ్రాయాల్సి వచ్చింది!

కులము కులమంటిమ
కొలత వేసి కొరత
కంటలేల చేయు కఱహమేల!
కలుగువారిచేత గలుగువారికెల్ల
తలవరంబె చూడ అవరనాథ!

అను పద్యంగా ఒకరి యువసరము మరొకరికి అవసరమే. కులము వృత్తి బేధంచే విభజింపబడినదే కాని శరీర సంబంధంచే కాదు. గీత 15వఅధ్యాయము నందు ఆత్మ బలము గలవానికి శాస్త్ర చింతన — అది గలిగినంత నిర్వహించగల వానికి శరీరబలం గల వానికి క్షాత్రకర్మ, మహాగమనం ఎక్కువ గలవానికి వ్యాపార కర్మ, కేవలం శారీరకచేత బేధువానికి శూద్ర కర్మ అనగా స్వల్పమైన అనగా ఒకరు చెబితే జేయు కర్మ సేవా కర్మ యని శాస్త్రం చెబుతోంది. అయితే మనం పనం శారతమ్యాన్ని బట్టి వారి ఆహారవిహారాలను బట్టి నీవ ఉచ్చ భావాలు పెట్టుకుంటున్నాము. మనలు అందరికీ అవసరమైనవి. పోతే వాని తారతమ్య బేధం చేయక సమాన అవసరములు అందరు గుర్తించిన సమానత యేర్పడును. యిక పోతే ఆహార విషయము గుణ ప్రవృత్తికి కారణం. ఆ త్రిగుణములు అందరిలో కొద్ది గొప్ప లేదా అందిరిలో పని చేయును; కాదనలేము. ఇంద్రియారాడు సుఖములు అందరిలో వాని విబ్బంగా వుంటే వుంటే వుంది. ఎవరు యెవరు పేరు చెబితే అది మానవుల నడుమనే బేధాభిప్రాయాలను రాపిలుమనాని దేవుని యెదుట అని రేపని తెలియాలి. మానవుందరు ఏకభావనే అని అందిరిలో ఏర్పడాలి. సంఘ జీవనమందు లోకులు అంతా ప్రజాస్వామ్య మందు ప్రగతి పథకం చేరు చేయబడుతూ విజ్ఞానుల నడుమ వ్యక్తిగత బేధాభిప్రాయాలు యెగ్గదుతున్నాయి. మొదట నా రాజ్యములో పాలనంటు అంతం చేసిన ఈ కుల బేదాలు సమయును. జాతి బాగు పడును.

—గాధిరాజు, గీతాపాఠకుడు, మహాబూబ్ నగరం.

మనసినిమాలు

ప్రేయసీ ప్రియుల రహస్య గానం

(రు. 10 బహుమతిపొందిన రచన)

ప్రియుడు ప్రేయసి ఇంట్లో రహస్యంగా కలుసుకుంటాడు. నెమ్మదిగా మాటాడుడు. పైగా యుగళగీతాలు పాడుతూంటారు. ఆ ఇంట్లోవారికి ఇంత శబ్దమైనా తెలియదా! ఇది చాలా విచిత్రంగా ఉందికదూ!

గొట్టాపు దుర్గారావు, ఏలూరు.



విఫలం

19 12-1978 మంగళవారం

ఈ సం 1900. మార్గశిరమాసం 28

★ మేషం : అన్ని వ్యవహారాల్లోనూ ఫలితం సామాన్యంగా ఉంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

• వృషభం : అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు.

• మిథునం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుస్తారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి.

★ కర్కాటకం మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. సాటివారిలో గౌరవం బాగుంటుంది.

• సింహం : ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

• కన్య : రావలసిన డబ్బు అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

• తుల : మీ కంటే పెద్దవారు కూడా మీ సూచనాల్ని కోరవలసి వస్తుంది. పుణ్య కార్యాలు చేస్తారు.

• వృశ్చికం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

• ధనుస్సు : సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో యెవరినీ విశ్వసించి నమ్మడం తగదు.

• మకరం : భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కలుస్తారు.

• కుంభం : వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. దైవకార్యాలు నెరవేరుతాయి.

★ మీనం : సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల సహకారం లభిస్తుంది.

— మహేష్

వార్తాకదంబం

చిలకలూరిపేటలో జనతా విజయోత్సవం

చిలకలూరిపేట, డిసెంబరు 18 : మున్సిపల్ వైస్ చైర్మన్‌గా జనతాపార్టీ అభ్యర్థి అజిత్‌కుమార్ మోహన్ గెలిచిన సందర్భంగా, గుంటూరుజిల్లా చిలకలూరిపేట పట్టణ జనతా పార్టీ దరితవర్గాల సమాన్య బహిరంగ, యువజనతా కార్యకర్తలు 200 మంది పాల్గొంటే అలంకరించిన బండిపైన జండా ఎగురవేసి పూలగింపు జరిపారు. కళామందిరం సెంటర్ నుండి ప్రారంభమయిన పూలగింపు పాలిపేజ, చిన్నబజారు సెంటర్, పర్చూరుపేట సెంటర్, గుర్రాలపాలెం, బూదాలపాడు మీదుగా కళామందిరం సెంటర్ చేరి అక్కడ జనతాపార్టీ హరిజన కార్యకర్త బొబ్బాబూషణం గారిచే జండా ఎగురవేయబడినది. పూలగింపు ముందుభాగాన తులసినాయక్ సాధుప్రత్యేకాకర్షణగా వుంది. పట్టణ జనతాపార్టీ నాయకులు, వివిధ ప్రజాసంఘం కార్యకర్తలు, యువజనతా అధ్యక్షుడు వి. హరి, జాని, యిందా జె. ఎస్. ఎస్. టి. నాగేశ్వరరావు, ఎం. వెంకటేశ్వర్లు, బి. క్రిష్ణమూర్తి, సీనానాభూషణం, సి. హెచ్. వెంకటేశ్వర్లు, బి. భూషణం బి. వెంకటేశ్వర్లు, సి. కె. బాబు, తులసి నాయక్ తదితర కార్యకర్తలు పూలగింపును జయప్రదం చేశారు.

చిలుకూరి వీరభద్రరావు స్మారకోపన్యాస సభ

[స్థానీయ విశేషం]

ఏలూరు, డిసెంబరు 18 : ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పత్రికా రచయిత చిలుకూరి వీరభద్రరావు స్మారక ఉపన్యాస సభ యిటీల ఇక్కడ జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏలూరు సాహిత్య మండలివారు ఈ సభను ఇక్కడ సెంట్ థెరిసా హైస్కూలు ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు.

శ్రీ శ్రీ శ్రీ లక్ష్మణయతీంద్రులవారు సభకు అధ్యక్షత వహించారు.

తొలత సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగతోపన్యాసం చేస్తూ, వీరభద్రరావు ఈ జిల్లాకు చెందినవారు కనుక ఈ సభ ఇక్కడ ఏర్పాటుచేశామన్నారు.

సాహిత్యమండలి అధ్యక్షులు శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి ప్రసంగిస్తూ దాదాపు 40 సంవత్సరాల చరిత్రగల మండలి చరిత్రలో ఈ సభ ఎన్నదగినదన్నారు.

తెలుగు వైతాళికులలో ఒక విశిష్ట స్థానాన్ని చూరగొన్న వ్యక్తి వీరభద్రరావు అని స్మరిస్తూ, ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

స్మారకోపన్యాసకర్త శ్రీ వోరుగంటి రామచంద్రయ్య [తిరుపణ్ణామలై] ప్రసంగిస్తూ తెలుగు కవితయ మనదగినవారు కొమర్రాజు లక్ష్మణరావు, చిలుకూరి వీరభద్రరావు, మల్లంపల్లి సోమశేఖరశర్మ అన్నారు.

వీరభద్రరావుగారు నర్సాపురం తాలూకా పెనుమదం గ్రామంలో సుమారు నూరు సంవత్సరాల క్రితం జన్మించారు. ఏలూరులో ఒక వారపత్రికకు చాలకాలంగా సంపాదకత్వం వహించారు. తొలుత గొప్ప చరిత్ర పరిశోధకులని పేర్కొన్నారు.

సాహిత్య అకాడమీ తరపున శ్రీ రామానుజారావు రు. 116 లను శ్రీ రామచంద్రరావుకు అర్పించి గౌరవించారు.

ఏలూరు సాహిత్య మండలివారు శ్రీ దేవులపల్లివారిని దుశ్శాలువతో సత్కరించారు.

శ్రీ పుల్లాభట్ల శ్రీరామమూర్తి [కార్యదర్శి] వందన సమర్పణ చేస్తూ, అకాడమీవారు ప్రతి సాహిత్య మండలికి ఏడాది వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీకాకుళంజిల్లా హాస్టల్ వార్డెన్‌ల సంఘం

శ్రీకాకుళం, డిసెంబరు 18: ఇటీవల శ్రీకాకుళం జిల్లా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహ నిర్వాహకుల సమావేశము శ్రీ ఎస్. జయదాస్ అధ్యక్షతన సమావేశమై శ్రీయుతులు లోణంకి రామన్నాయుడు అధ్యక్షులుగాను, ఎస్. అప్పారావు కార్యదర్శిగాను, జి. అప్పారావు సహాయ కార్యదర్శిగాను, ఎ.తనిటయ్య కోశాధికారిగాను, వి. మాడిశాయుడు కార్యవర్గ సభ్యులుగాను ఏకగ్రీవంగా శ్రీకాకుళంజిల్లా హాస్టల్ వార్డెన్ సంఘమునకు ఎన్నకోబడినారు.

తూ.గో. పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బందిసంఘం

పెద్దాపురం, డిసంబరు 18 : తూర్పు గోదావరిజిల్లా పంచాయితీరాజ్య ఇంజనీరింగ్ సిబ్బంది సంఘానికి ఈ క్రిందివారు మాతన కార్యవర్గ సంఘ సభ్యులుగా ఎన్నుకొనబడినారు.

అధ్యక్షుడు : శ్రీ బి. లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు : శ్రీ డి. గోపాలకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి : శ్రీ సి. హెచ్. సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి : శ్రీ ఎస్. సూర్యనారాయణ, కోశాధికారి : శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు.

చీరాలలో గీతపనివారిధారణ

చీరాల, డిసెంబరు 18 : గీతపనివారి రాష్ట్ర సంఘం పిలుపును పురస్కరించుకుని చీరాల తాలూకా కల్లు గీత పని వారు వేదు తాలూకా పీసు ముందు ధారణ జరిపారు. శ్రీయుతులు వై. సూర్యనారాయణ, వై. సుందరరావులు, ఎస్.చంద్రశేఖర్ నాయుడిల్లు మొత్తం తాలూకాకు చెందిన సుమారు రెండు వందల మంది గీతపని వారు ఈ ధారణలో పాల్గొన్నారు.

స్థానిక తాటి సభ్యుడు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు సమాధానమిచ్చి, గీత పనివారి కోర్కెలను గుర్తించి తమ సభలో చెప్పగలమని హామీ యిచ్చారు. ధారణలో పాల్గొన్న వారు రాశీర్వాదరావు. వినతిపత్రం సమర్పించారు. [స్వ. వి.]

గుంటూరులో స్వామి అయ్యప్ప పూజా ఉత్సవం

గుంటూరు, డిసెంబరు 18 : శ్రీ శబరిగిరీశ ధర్మశాస్త్ర భక్తమండలి శ్రీ స్వామి అయ్యప్ప మండల పూజా మహోత్సవం డిసెంబరు 23 నుండి ఉదయం 5 గంటల నుండి 24 వ తేదీ ఉదయం 5 గంటల వరకు గుంటూరు గాంధి పార్కులో జరుపుటకు 23 వ తేదీ సాయంత్రం 4 గంటలకు పురవీధుల వూరేగింపు మరియు స్వామి పూలగింపు కూడా ఏర్పాటు చేయుటకు స్వామి అయ్యప్ప ఉత్సవ కమిటీవారు నిర్ణయించారు. ఈ ఉత్సవములో కేరళ సంగీత అకాడమీ వారిచే నిర్వహింపబడిన బి. కె. ఫణిక్కర్, వేణునాయర్ నాయకత్వాన 27 మంది కళాకారుల బృందం కూడా పాల్గొంటుందని, భక్తులు విరివిగా ఉత్సవంలో పాల్గొనాలని శ్రీ పవనా పూర్ణచంద్రరావు కోరుతున్నారు.

మహిళలచే పొదుపు ఉద్యమ నిర్వహణకు విజ్ఞప్తి

గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ జె. రాంబ

కోస్తా ప్రాంతంలో సురక్షిత గృహాలనిర్మాణం: మంత్రి పెద్దిరెడ్డి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

గుంటూరు, డిసెంబరు 18: గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలో 1977 నవంబరు తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో గాంధీ శాంతి సంస్థ, రెడ్‌క్రాస్ సంస్థ నిర్మించిన కాలనీలను రెవిన్యూ మంత్రి శ్రీ ఎస్. జనార్దనరెడ్డి మొన్న సందర్శించినందుచ్చంలో ప్రసంగిస్తూ, తుపాను దెబ్బతిన్న కోస్తా ప్రాంతంలో పూరిల్లు అనేది లేకుండా సురక్షితమైన ఇళ్లు పునర్నిర్మించి యివ్వడం ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నదని చెప్పి డించారు. రాష్ట్రంలో ఏడాదికి లక్ష ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం ఒక పంచవర్ష పథకం తలపెట్టిందని వ్యయుంద సంస్థల సహాయంతో యిది నెరవేరవచ్చునని అన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో వచ్చే జూన్‌కు 20,000 ఇళ్లు నిర్మించ తలపెట్టినామని, 14,000 ఇళ్లు అయినా సిద్ధంచేసి యివ్వగలమని విశ్వసిస్తున్నామని ఆయన తెలియజేశారు. న్యూఢిల్లీలోని గాంధీ శాంతిసంస్థ, తిరువతిలోని ఎన్. డి. ఆర్. ఎం. ఐ. సంస్థ కలసి మంత్రివారి పాలెంలో నిర్మించిన 102 ఇళ్లకు [రాధాకృష్ణనగర్‌కు] విద్యుచ్ఛక్తి, రోడ్లు నడుపాయాలు కలిగించగలమంటూ, యిక ముందు ఈ సంస్థ నిర్మించదలచిన ఆరు, ఏడు వందల ఇళ్లకు ముఖ్యమంత్రి సమీకృతవిధి నుంచి రు. 7 కోట్లు మ్యాచింగ్ గ్రాంటులు సమకూర్చడానికి కృషి చెయ్యగలమని హామీ ఇచ్చారు. మంత్రులు శ్రీ జనార్దనరెడ్డి, శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు కోస్తా ఆంధ్ర అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ జి. వేదాంతరావు, శాసన సభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ కె. బలరామమూర్తి, పునరావాస శాఖ కమిషనర్ శ్రీ బి. కె. రావు, బాపట్ల, జయప్రకాశ్‌నగర్, పెదగొల్లపాలెం, గజపవరం, లంకమాలపల్లి, మర్రివారిపాలెం లోని రాధాకృష్ణ నగర్ సందర్శించారు. రాధాకృష్ణనగర్‌లోని ముఖ్యసభలో శ్రీ జనార్దన రెడ్డి ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎడ్లపాటి వెంకట్రావు గాంధీ శాంతిసంస్థ విస్తృత సేవలను కొనియాడారు. తుపాను వచ్చినప్పుడు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో తాత్కాలికంగా నిర్మించిన కొన్ని ఇళ్లు పడిపోయాయని వాటిని కూడా ప్రభుత్వం పునర్నిర్మాణం చేయాలని కోరారు.

శ్రీ వేదాంతరావు రిజర్వేషన్‌లకు వ్యతిరేకంగా బీహార్‌లో, గుంటూరులో జరిగిన ప్రదర్శనలను ఖండిస్తూ, వెనుకబడిన తరగతులకు 40 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చారుగాని కంటే అభ్యుదయ వర్గాలకు [ఫార్వర్డ్ క్లాస్] 60 శాతం రిజర్వేషన్‌లు ఇచ్చినట్టు గ్రహించి తగు విధంగా ప్రవర్తించాలన్నారు.

శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ పసుపులేటి కోటేశ్వరరావు ప్రసంగించిన మీదట ఎన్. డి. ఆర్. ఎం. ఐ. కార్యదర్శి శ్రీ భువరామమూర్తి ప్రసంగిస్తూ, ఆ వెనుకబడిన వర్గాలకు క్షేమం కాలనీలు కట్టి యివ్వడం కాక అందులో నివసించే వెనుకబడిన వర్గాల వారు తమ కాళ్లపై తాము నిలబడేటట్లు వారికి ఉపకరణాలు కల్గించబడడం, సుశిక్షణగల ఉత్తమపౌరులుగా వారిని తీర్చి దిద్దడం తమ సంస్థల లక్ష్యమన్నారు.

శ్రీ ఎ. ఎస్. నరసింహమూర్తి వందన సమర్పణ చేశారు. అంతకు ముందు శ్రీ జనార్దనరెడ్డి బాపట్లలో వెనుకబడిన వర్గాల వారికి రు. 5 లక్షలకు మించిన రుణం పత్రాలు, 60 మందికి ఇళ్ల స్థలాలు పట్టాలు అందజేశారు.

ఉద్యోగార్థమై విదేశాలకు వెళ్ళేవారి సమస్యల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 18: విదేశాలకు వెళ్లిన ఉద్యోగార్థుల సమస్యల పరిశీలనకు కార్మిక పౌరవిమానాన విదేశ వ్యవహారాల మంత్రి త్రిశాఖలధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు విదేశ వ్యవహారశాఖామంత్రి శ్రీ వాజపేయి రాజ్యసభలో చెప్పారు.

గల్ఫ్‌దేశాలలో పాస్‌పోర్టుల విధానం నడిపించబడడం ఊహించ అవకాశాల కారణంగా కొందరు సంఘ వ్యతిరేక శక్తులు పోర్జరీ పాస్‌పోర్టులు, వీసాలు సృష్టిస్తున్నారనడంలో సందేహంలేదని. అటువంటి విషయాలు ప్రభుత్వ దృష్టికి వచ్చినపుడు తగు చర్యతీసుకొనబడిందని, దేశంలోని వివిధ ప్రాంతాలలో ఈసందర్భంగా పెక్కు పోలీసుకేసులు పెట్టబడినవని శ్రీ వాజపేయి చెప్పారు.

—:o:—

రాష్ట్రీ జనాభా 4 90 కోట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 18: భారత్‌లో 1978—79 సంవత్సరానికి సంబంధించి జనాభా పెరుగుదలరేటు 1.98 శాతం ఉండగలదని, ప్రణాళిక సంఘం నియమించిన నిపుణుల బృందం పేర్కొన్న విషయాలు ప్రతిపదికగా అంచనా వేయడం జరిగింది.

ఆరోగ్య శాఖామంత్రి శ్రీ జె. పి. యాదవ్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ దేశంలోని 22 రాష్ట్రాలలోకన్నా ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెరుగుదల రేటు తక్కువగా—1.61 శాతం ఉన్నదని తెలియజేశారు. 1978 మార్చి ఆరు నాటికి ఆంధ్రప్రదేశ్ జనాభా 4.90 కోట్లు ఉన్నట్లు అంచనా వేయబడిందని, ఆయన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ పరిశ్రమాభివృద్ధి సంస్థ శీతల గిడ్డంగికి మత్స్యశాఖ మంత్రి శ్రీ గోకా రామస్వామి మత్స్యశాఖ డైరెక్టర్ కార్యాలయం అవరణలో ఇటీవల శంకుస్థాపన చేశారు. అటవి గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీ శ్రావణకుమార్, ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. పి. విలియమ్స్ చిత్రంలో వున్నారు.

వెనుకబడిన వర్గాల ఉద్ధరణకు వైజ్ఞానికుల కృషి: పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

నెల్లూరు, డిసెంబరు 18: రాజకీయాలలో నిమిత్తం లేకుండా వెనుకబడిన వర్గాల సమున్నతికరణకు నేటి వైజ్ఞానికులు కృషి చేయాలని పార్లమెంటు సభ్యులు శ్రీ రాజ్ గోపాల్‌సింగ్ యాదవ్ శ్రీ తారదీయాదవ్ ప్రముఖులు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభలో ప్రసంగిస్తూ అన్నారు.

శాసనమండలి ప్రధాన నచేతక్ శ్రీ చక్రపాణి మాట్లాడుతూ, ప్రభుత్వ రంగంలో దేశ జనాభాలో అధికసంఖ్యగల బలహీనవర్గాలకు ప్రాబల్యం పొంది, పేదప్రజల సంక్షేమానికి కృషి చేయవలసిన సమయం ఆసన్నమైందని, ఉన్నత వర్గాలలో గూడా తమ అధికతను పలువురికి పంచే పదవసహనాన రావాలని కోరారు.

శ్రీమతి సంతోషమ్మ ఎం. ఎల్. సి. మాట్లాడుతూ ఐ. ఎ. ఎస్. అధికారులలా వెనుకబడిన వర్గాలలో ఎవరూ లేరని అన్నారు.

సభకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ సి. రామస్వామి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సూర్యనారాయణ, వరదయ్య, సుబ్బరాయుడు ప్రభృతులు ప్రసంగించారు.

నెల్లూరు న్యూస్ సంపాదకులు శ్రీ ఎం. డి. ఇస్మాయిల్ వందనసమర్పణ చేశారు.

పశువైద్య సహాయ శిబిరం

నెల్లూరు సమీపంలోని బుచ్చిరెడ్డిపాలెంలో సంచార పశువైద్య సహాయ శిబిరానికి జిల్లాకలెక్టరు శ్రీ టి. గోపాలరావు ప్రారంభోత్సవం చేశారు.

తరతరాలనుగా గొర్రెలను పెంచే వెనుకబడిన తరగతులకు, షెడ్యూలు కులాల వారి ఆర్థికాభివృద్ధికి 5 సహకార సంఘాలు [గొర్రెల] ఏర్పాటు చేయబడ్డాయని కలెక్టరు అన్నారు. రాపూరు, ఆత్మకూరు తాలూకాలలో ప్రయోగం కోసం 10 పాడిపరిశ్రమ సహకార సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.

సంచార పశువైద్య శిబిరం ఏర్పాటు కావడం నెల్లూరుజిల్లాలో ఇదే ప్రథమం.

పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టరు డాక్టరు జి. సుబ్రహ్మణ్యం రీజినల్ జాయింట్ డైరెక్టరు డాక్టరు జె. కృష్ణారావు, సంఘ చేరుకుడు శ్రీ కె. విష్ణయ్యలు కూడా ప్రసంగించారు.

తోటల పరిశోధన కేంద్రం

తోటల పెంపకం పట్ల జిల్లాలో ప్రోత్సాహకరమైన స్థితి వున్నందున జిల్లాలో తోటల పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించే విషయం పరిశీలించవలసిందిగా జిల్లాకలెక్టరు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునికి విజ్ఞప్తి చేశారు.

వాణిజ్య పంటలు

పాతకాలపు పద్ధతులకు స్వస్తిచెప్పి, దేశపరిస్థితులలో మార్పు గమనించి, రైతాంగం అభివృద్ధి చెందాలనీ, వచ్చే ఏడాదిలో కూడా వాణిజ్య పంటలనే వేస్తామని రైతులు వాగ్దానం చేస్తే నీటి సౌకర్యం తప్పక అందజేస్తామని, లేకుంటే యథాప్రకారమే నీరు యిస్తామని కాబట్టి రైతాంగం వాణిజ్య పంటలపై శ్రద్ధచూపాలని జిల్లాకలెక్టరు శ్రీ టి. గోపాలరావు రైతులను కోరారు.

సుమారు 65 వేల యకరాలకు నీటి పారుదల సౌకర్యం కలిగించబడిన అవసరం వున్నదని, రెండవ పంటకు 7091 యకరాలకు నీరు సరఫరా కాగలదని నెల్లూరు దక్షిణ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం. టి. మునిరెడ్డి వివరించారు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి ఎం. ఎల్. ఏ., మాట్లాడుతూ రెండవ పంటగా 20 వేల యకరాలు సాగవుతోందనీ, అనూర ప్రాంతం రైతాంగానికి 1000 యకరాలకు బోర్ వేయడంతో నీరు యిచ్చే ఏర్పాటు చేయాలని కోరారు.

వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వరి పంటకన్నా వాణిజ్య పంటలకు అధికఫలితమనుంటుందన్నారు.

ఈనెల 26వ జరుగు కొవ్వూరు తాలూకా రైతు సదస్సుకు రైతులందరూ పాల్గొనాలని కర్షకులు రైతాంగాన్ని కోరారు.

నిప్పో కార్మికుల సమ్మె

విజ్ఞాన్స్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న సమ్మెను పురస్కరించుకుని జిల్లాకలెక్టరు ఇరు వర్గాలకు ఆచరణ యోగ్యంలో వుండునట్టు ఈనెల 13న ఒక తీర్పునిచ్చారు.

అందులో నెలసరి జీతగాళ్లకు రు.50లు, దినసరిజీతగాళ్లకు రోజుకు రెండురూపాయలు పెంచారు. 1978 సంవత్సరానికి ఇచ్చే బోనసుకు అదనంగా 1977 కు రు.100లు యివ్వాలని, 240 దినమములకంటే అదనంగా పనిచేసిన క్యాజువల్ పనివారిని ఖాయపరచాలని, ఇంతకుపూర్వం క్రమశిక్షణ క్రింద తీసివేసిన ఆరుగురి విషయంలో నెల్లూరు జాయింట్ కలెక్టర్ కృష్ణన్‌గా వివారించి, వారి విడుదలయానికి అందరూ బాధ్యులగవలసిన కలెక్టరు తీర్పుచేశారు. ఇందుకు మేనేజిమెంటువారు ఆమోదించారు. కాని పనివారు, వారికి మద్దతుయిచ్చే సంఘాలు తీర్పు ఆమోదించక సమ్మె కొనసాగించారు.

14న మేనేజిమెంటువారు ఒక నోటీసు బోర్డును ఫ్యాక్టరీ బయటతగిలించారు. కార్మికులు పనిలోకి రావలసిన కలెక్టరు యిచ్చిన తీర్పును ఉపసంహరించుకుంటామన్నట్లు ఆ నోటీసుబోర్డులో వుంది. ఫ్యాక్టరీలోపోలీసు బందోబస్తు వుంది. [స్వ. వి.]

లక్నోలో తెలుగు నాటిక పోటీలు

లక్నో, డిసెంబరు 18: లక్నో ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన ఇటీవల స్థానిక తెలుగు నాటిక పోటీలు జరిగాయి. ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా ఆ ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేయగా, శ్రీ పెట్లా ఆంజనేయులు [కలకత్తా] శ్రీ పీడిత గోపాలరావు (ఢిల్లీ) న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్లు సంఘాధ్యక్షుడు శ్రీ రామదుగు విశ్వనాథం, కార్యదర్శి శ్రీ లంగన్న పత్రికాముఖత్ ఒక ప్రకటనలో తెలిపారు.

శ్రీ ఆదినిమ్మ ప్రాసిన "వాంటెడ్ ఫాదర్స్" అనే నాటికను కాన్పూరు ఆంధ్ర సంఘం వారు ప్రదర్శించారు. శ్రీ గణేష్ పాత్రో రచించిన "ఆగండి, కొంచెం ఆలోచించండి" అనే నాటికను సహదేలు ఆంధ్ర సమాజంవారు, చండీగఢ్ ఆంధ్ర సాంస్కృతిక సంఘంవారు, భర్గపూరు ప్రగతి ఆర్ట్స్ అసోసియేషన్‌వారు ప్రదర్శించారు. శ్రీ గణేష్ పాత్రో రచించిన "కొడుకు పుట్టాలి" అనే నాటికను లక్నో కళావాహిని వారు ప్రదర్శించారు.

శ్రీ యేండమూరి వీరేంద్రనాథ్ రచించిన "మనుషులొస్తున్నారు జాగ్రత్త" అనే నాటికను విశాఖపట్టణం బి. హేచ్. పి. వి. రిక్రియేషన్ క్లబ్ (మిత్ర సమితి) వారు ప్రదర్శించారు. ఆ పోటీలలో ఈ క్రింది విధంగా బహుమతులు లభించాయి.

ఉత్తమ ప్రదర్శన: మొదటి బహుమతి "ఆగండి, కొంచెం ఆలోచించండి" ఆంధ్ర సమాజం, సహదేలు (ఉత్తర ప్రదేశ్) ద్వితీయ బహుమతి "కొడుకు పుట్టాలి" కళావాహిని, లక్నో.

ఉత్తమ నటుడు మొదటి బహుమతి శ్రీ బి. వి. ఎస్.ఎన్. రాజు 'మనుషులొస్తున్నారు జాగ్రత్త'లో ఆగంతకుడు పాత్రధారి, బి. హేచ్. పి. వి. రిక్రియేషన్ క్లబ్, విశాఖపట్నం. ద్వితీయ బహుమతి శ్రీ డి. కె. రావు "ఆగండి, కొంచెం ఆలోచించండి"లో నిన్నోడు పాత్రధారి ఆంధ్ర సమాజం, సహదేలు.

ఉత్తమ నటి: మొదటి బహుమతి శ్రీమతి సి. రామకృష్ణ 'కొడుకు పుట్టాలి'లో కోడలమ్మ పాత్రధారిణి, కళావాహిని, లక్నో. ద్వితీయ బహుమతి శ్రీమతి సీతా గ్రేస్ 'వాంటెడ్ ఫాదర్స్'లో రాధ పాత్ర ధారిణి, ఆంధ్ర సంఘం, కాన్పూరు.

ఉత్తమ దర్శకుడు: మొదటి బహుమతి శ్రీ సి. హెచ్. ఎ. రమణ 'ఆగండి, కొంచెం ఆలోచించండి' ఆంధ్ర సమాజం, సహదేలు. ద్వితీయ బహుమతి శ్రీ జి. రాజేశ్వరరావురెడ్డి 'ఆగండి, కొంచెం ఆలోచించండి' ప్రగతి ఆర్ట్స్ అసోసియేషన్, భర్గపూరు.

ఇంకేక ప్రతి నాటికలో ఒక నటునికి 'ఆగండి, కొంచెం ఆలోచించండి' ప్రదర్శించిన చండీగఢ్ ఆంధ్ర సాంస్కృతిక సంఘంవారి ప్రత్యేక బహుమతి లభించింది.

కెనరా బ్యాంక్, గాంధినగర్, విజయవాడ—3

(భారత ప్రభుత్వ సంపూర్ణ యాజమాన్య సంస్థ)

నోటీసు

సామాన్య ప్రజలు, మా బాలర్జేమ నిత్యనిధి డిపాజిట్‌స్కీములక్రింద డిపాజిటర్లు మాయొక్క బాలర్జేమ/ఎస్. ఎస్. డి. స్కీము ఏజంటుగా ఉండియున్న శ్రీ ఎస్. కులశేఖర్ (శేఖర్) 1—12— 1978 నుండి ఆ విధమైన అధికారమునుండి తొలగినవారని ఆ తేది దరిమిలా పై తెల్పబడిన ఏజంటుద్వారాగాని, వారితోగాని ఏవిధమైన వ్యవహారమైనను జరుపబడినట్లున్న బ్యాంకుకు ఏవిధమైనబాధ్యతయులేదనియు గ్రహించవలసినదిగా కోరడమైనది. క్లెయిములేవైనవున్నచో ఈ పబ్లిక్ నోటీసు తేదినుండి 30 రోజులలోగా బ్యాంకు దృష్టికి తేవలెను. ఆపైనఏట్టిక్లయిములుపరిశీలించబడవు.

బ్రాంచి మేనేజరు, కెనరా బ్యాంకు, గాంధినగర్, విజయవాడ—520003.

సంగీత, నాటక అకాడెమీ అవార్డులు

న్యూఢిల్లీ, డిసెంబరు 18: సంగీత నాటక అకాడెమీ ఈ సంవత్సరం వార్షిక అవార్డులకు శ్రీ లాల్‌గుడి జయరామన్ [వయోలిన్] శ్రీ సంధ్యాదేవి శ్రీనివాసరావు [కర్ణాటక సంగీతంలో భక్తిపూరితమైన దాసకీర్తనలు] శ్రీ సి. ఆర్. ఆచార్యులు [కూచిపూడి నృత్యకళ నేర్చే అధ్యాపకులు] ముప్పుగు 14 మంది కళాకారులకు ప్రదానం చేయటానికి ఎంపికు చేశారు.

ప్రప్రథమంగా యీ సంవత్సరం ఒరిస్సాలో తోలుబొమ్మలాటను పోలిన రావణచాయ అనే కళకు పురస్కారగణన ఇచ్చి, అందులో సిద్ధహస్తుడైన కథినందదాస్‌కు అవార్డు యిచ్చుటకు ఎంపికుచేశారు.

మధురై ఎన్. సోమసుందరం [కర్ణాటక గాత్రసంగీతం] కూడా అవార్డుకు ఎన్నికచేసిన 14 మందిలో వున్నారు.

ఇంకా శ్రీయుతులు ఖదీంహుస్సేన్ [హిందుస్థానీగాత్ర సంగీతం] పురుషోత్తమదాస్ [హిందుస్థానీ వాద్యసంగీతం, సితార్] రాయ్‌చందు బోరల్ [పుణజాత్మకసంగీతం]

రంగస్థలంకి చెందిన వారిలో శ్రీ జబ్బార్ పటేల్ [దర్శకత్వం], మాస్టర్ దత్తారామ్ [నటన], టి. కుంజకిశోరీసింగ్ [జాత్రా—మణిపూర్], ఇక నృత్యంలో శ్రీ సి. ఆర్. ఆచార్యులు, శ్రీమతి కళావాండలం కళ్యాణ కుట్టిఅమ్మ [మోహినీఅట్టం], శ్రీ బాపూ రావ్‌బయన్ ఆలాయ్ [సత్రియ] లకు యీ అవార్డుల లభించాయి.

అకాడమీ విశిష్ట సభ్యులుగా [ఫెలో] లలిత కళలకు చెందిన ఇరువురు ప్రముఖులు శ్రీ బి. పుట్టస్వామయ్య, శ్రీ తిరువెంగాడు సుబ్రహ్మణ్య పిల్లేసు, అకాడమీ సాధారణ మండలి మొన్న ఇక్కడ సమావేశంలో ఎంపికు చేసింది.

తెనాలిలో ఎన్.జి.వో ల రిలే నిరాహారదీక్ష

తెనాలి, డిసెంబరు 18: ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ.ల సంఘం ఆదేశానుసారం తెనాలి తాలూకా ఎన్. జి. ఒ.ల సంఘం వారు 6వ తేదీన తాలూకా ఆఫీసుఎదుట రిలే నిరాహార దీక్షను ప్రారంభించి 7వ తేదీ సాయంత్రం వరకు కొనసాగించారు. 6వ తేదీ రిలేనిరాహార దీక్షలో పాల్గొన్న 10 మంది ఉద్యోగులలో తాలూకా సంఘం కార్యదర్శి శ్రీ జి. తులసిరావ్, ట్రెజరర్ శ్రీ జి. నాంచారయ్య మొదలైనవారున్నారు. [స్వ. వి.]

తిరుమల తిరుపతి దేవస్థానములు - తిరుపతి

టెండరు నోటీసు

టి. టి. దేవస్థానములు, హెల్త్ డిపార్టుమెంటుకు తిరుమలకు చేర్చు ఈ క్రింది ఐటములు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లను 30—12—1978 సా.4 గంటలలోగా హెల్త్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుమల వారి ఆఫీసులో స్వీకరించెదరు.

వ.నెం.	ఐటంపేరు	పరిమాణము	అంచనావిలువ	ధరావతు
1.	ఫినాయిల్	2400 లీటర్లు	రు.12400—00	రు.310—00
2.	బ్లీచింగ్‌పౌడరు	160 × 50కేజీలిటిన్నులు	రు.19000—00	రు.475—00
3.	సున్నంపొడి	45 టన్నులు	రు.11000—00	రు.275—00

టెండరు షెడ్యూళ్లను, నిబంధనలతో సహా వుచితంగా హెల్త్ ఆఫీసరు, టి. టి. దేవస్థానములు, తిరుమల వారినుంచి 25—12—1978 లోగా, స్వంతచిరునామా వ్రాసి, తగినన్ని స్టాంపులు అంటించిన కవరును అభ్యర్థనతోపంపిన పంపగలరు. పైన తెలియజేసిన పరిమాణము అవసరాన్నిబట్టి పెంచేందుకు అవకాశముండును. టెండర్లను 30—12—78 తేది సా.4.00గంటలకు హెల్త్ ఆఫీసరు, టి.టి.దేవస్థానములు, తిరుమలవారిచే వారి ఆఫీసులో తెరువబడును. టెండర్లలోబాటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి. టి. దేవస్థానములు, తిరుపతివారి పేర్ల, పైన ఒక్కొక్క ఐటం కెదురుగా తెలిపిన ధరావతు మొత్తమునకు డిమాండు డ్రాఫ్టును జతపర్చవలెను.

(సం) పి. వి. ఆర్. కె. ప్రసాద్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

ఈ దిగువ పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు విడివిడిగా ఈ కార్యాలయమునకు డి. 4—1—1979 సా. 4 గం. వరకు చేరునట్లు కోరబడుచున్నవి. పరుగు టెండర్లు అదేదినమున సా. 4.30 గం.లకు తెరువబడును.

1. చిత్తూరు రైల్వే స్టేషన్ నుండి చిత్తూరు పెట్రోల్ స్టోర్సుకు సిమెంటు రవాణా చేయుట (సుమారు విలువ రు. 20,000)
2. చిత్తూరు సెంటర్‌లో 7.31 ఎం.ఆర్.సి.సి. పోల్సు కాస్టింగ్ చేయుట (సుమారు విలువ రు. 20,000)
3. చిత్తూరు సెంటర్‌లో 8.23 ఎం.ఆర్.సి.సి. పోల్స్ కాస్టింగ్ చేయుట (సుమారు విలువ రు. 25,000)

టెండరు షెడ్యూళ్ళ పత్రములకై పెట్టు ఒకటికి రు. 5.15 చెల్లించి టెండరు షెడ్యూళ్ళ పత్రములు మరియు పరతులు, సూచనలు ఆఫీసు వేళలలో తేది 3—1—79 వరకు పొందవచ్చును.

ఈ సొమ్మును డిప్యూటీ చీఫ్ అకౌంటెంట్, అవరేషన్, చిత్తూరు వారి పేర్న స్వయముగా గాని లేదా మనియార్డరు ద్వారా గాని చెల్లించవచ్చును.

(సం) టి ఎస్. నారాయణాచారి,
డివిజనల్ ఎలక్ట్రిసిటీ ఇంజనీరు
ఆపరేషన్, చిత్తూరు.

ఫోన్: 2550
నాయుడు బిల్డింగ్స్, చిత్తూరు.
Lr. No. 1915/78-1

జగన్నాథ దేవాలయంపై గచ్చు చెక్కివేత పని: హైకోర్టు ఉత్తర్వు

కటక్, డిశంబరు 18: పూరీలోని జగన్నాథస్వామి దేవాలయం ఉపరిభాగంపై గచ్చు తొలగింపు పనిని, అట్టి చర్యవలన దేవాలయానికి ఎటువంటిహస్తం కలుగదని తగిన పరిశీలన అవసరం కేంద్ర ప్రభుత్వం సంతృప్తి చెందే వరకూ జరుపరాదని, ఒరిస్సా హైకోర్టు ఉత్తర్వు చేసింది.

ప్రజా బాహుళ్యంలోని అయిదుగురువ్యక్తులు జగన్నాథస్వామి పక్షాన దాఖలు చేసిన రిట్ పిటీషన్‌పై తీర్పునిస్తూ, హైకోర్టు డివిజన్ బెంచి, న్యాయమూర్తులు, శ్రీ ఆర్. ఎస్. మిశ్రా, శ్రీ పి. కె. రాయ్ తమ తీర్పులో, సరంజాలు చేచినంతవరకు అంత ఎత్తు వరకు దేవాలయంపై గచ్చు చెక్కివేతపని నిపుణుల సర్వేక్షణలో సాగించాలని ఆ పనికూడా పనిలో పేర్చు సంపాదించిన వారిచేత చేయించాలనీ తెలియజేశారు.

గచ్చుపూత అడుగునవున్న విగ్రహాలు శిల్పాలు దెబ్బతినని రీతిలో యీ పని జరపాలని కూడా హైకోర్టు పేర్కొన్నది.

దేవాలయం పరిరక్షణ విషయంలో, యునెస్కో సలహా సహకారాలు తీసుకోవాలని కూడా కోర్టువారు సూచించారు.

1958 సంవత్సరపు పురావస్తు స్థల పరిరక్షక చట్టంలోని 6వ సెక్షన్‌లో ఉద్దేశించినటుగా జగన్నాథస్వామి దేవాలయం వేచేజింగ్ కమిటీకి, కేంద్ర ప్రభుత్వ పురాతత్వశాఖకు మధ్య, యిట్టి పనికి ఎటువంటి ఒప్పందంలేదని కోర్టు వారు పేర్కొంటూ, నాల్గు వారాలలోపున యీ పని పూర్తి చేయాలని ఆదేశించారు.

దేవాలయం హిందువులది కాబట్టి సాంప్రదాయంగా హిందువులే దేవాలయంలోకి ప్రవేశించేందుకు అర్హులు కాబట్టి, దేవాలయరక్షణ పనులకు కూడా, హైందవేతరులు ప్రవేశించకుండా వుండేట్లు తగు శ్రద్ధ వహించవలదాని హైకోర్టు ఆదేశించింది.

లోగడ రిట్‌పిటీషన్‌ను స్వీకరించి ప్రవేశపెట్టుకొన్నప్పుడు, దేవాలయంపై గచ్చు చెక్కుడు పనిని నిల్పుచేస్తూ హైకోర్టు ఉత్తరువు చేసి వున్నది.

—:o:—

కాన్పూరులో 118 మంది అరెస్టు

కాన్పూరు, డిశంబరు 18: విద్యుత్ కేంద్రంవద్ద విడేయులైన పనివారంతు ఆందోళనపెట్టినందుకు మొన్న 118 మందిని అరెస్టు చేయడం జరిగిందని అధికార ప్రతినిధి ఒకరన్నారు.

అదంతా ఉండగా—పాన్కి విద్యుత్కేంద్రం వద్ద 70 శాతం జూనియర్ ఇంజనీర్లు పనిలోనికెళ్ళారని ఆయన అన్నారు. కాన్పూర్ విద్యుత్ సరఫరా సంస్థ బదుగురు గుమాస్తాలు, నల్గురు ఆపరేటింగ్ సిబ్బంది ఉద్యోగులను పనినుండి తొలగించారు. హాజరంతా సమ్మెలో ఉన్నారు.

ముడిచమురు సప్లయికి ఇరాక్‌తో భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ, డిశంబరు 18: 1979వ సంవత్సరానికి ఇరాక్ నుంచి 45 లక్షల టన్నుల ముడిచమురు సప్లయికి యునైటెడ్ ఎమిరేట్స్ నుంచి 15 లక్షల టన్నుల ముడిచమురు సప్లయికి భారత్ ఒప్పందాలపై సంతకాలు చేసినదని పెట్రోలియం రసాయనాల శాఖ మంత్రి శ్రీ హెచ్. యం. పటేల్ తెలియజేశారు.

పోలిలరేబియా నుంచి 25లక్షలటన్నులు, రష్యానుంచి 15లక్షల టన్నుల ముడిచమురు వస్తుంది. అదికాక పైన పేర్కొన్నది అదనంగా వస్తుంది. మిగతా అవసరాలు తీర్చుకోవడానికి ఏర్పాటులు చేస్తున్నారు. పార్లమెంటరీ సంప్రదింపుల సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ ఇరాక్ నుంచి ఈ నెలలో 160,000 టన్నుల ముడిచమురును ఎగుమతి అవుతుందని త్వరలోనే 110,000 టన్నులు ఎత్తుతారని శ్రీ పటేల్ తెలియజేశారు.

ఇటీవల పెట్రోలియం ఉత్పత్తుల సప్లయి తగినంతగా లేకపోవడానికి వివిధ అంశాలు కారణాలను ఆయన వివరించారు.

పాశ్చాత్యశాస్త్రీయ సంగీతానికి సంబంధించి వరోపాలో ప్రముఖ వాగ్గేయ కారుడయ ఫ్రాంజ్ పీటర్ స్కూబర్ట్ గౌరవార్థ భారత తంతి తపాలా శాఖ వారు 18న జారీ చేసిన తపాలా బిళ్ళ

మద్రాస్ మార్కెట్

మద్రాసు, డిసెంబరు 18

	రూ—పై
వేరుశనగపప్పు 80 కిలో	250—00
వేరుసెనగమానె లెడి క్వింటా.	675-00
ఆముక్కంపప్పుతోపాటు వేరుసెనగ మానె చిల్లరధర కిలో	7—20
పసుపు 16.5కి డబ్బా	
ఆముక్కంపప్పుతోపాటు	152—00
కొబ్బరిమానె 16.6కి.డబ్బా	
ఆముదం క్వింటా. మద్రాసు గోడవున్న వద్ద	550—00
ఆముదం 10.5కి,డబ్బాతో	85—00
ఆగ్నూర్	227—00
చిల్లరధర డబ్బా	15—00
నువ్వులమానె	128—133
చిల్లరధర	8—30
వేరుసెనగచెక్కలు—	90—00
పంచదార	212—217
బార్‌సిల్వర్	1570—00
ఔన్సుకి	15.80
లోకల్ సిల్వర్	1540—00
బంగారం	879—00
22క్యారట్ బంగారం	81—75

కోడిగుడ్ల ధరలు

మద్రాసు:—

డజను	5-40

వెండి, బంగారం ధరలు

బొంబాయి మార్కెట్టు:—

వెండిధర	1536—00
బంగారం ధర	838—00

కలకత్తా మార్కెట్టు:—

వెండిధర	1510—00

జాగ్వార్ విమానాలప్రాశస్త్యం ఎయిర్ మార్షల్ లతీఫ్ వివరణ

బెంగుళూరు, డిశంబరు 18: బ్రిటన్ నుంచి జాగ్వార్ విమానాలను కొనుగోలు చేస్తామని ఇవి చాలా ఉపయోగకరమైనవని భారత విమాన దళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ ఇజ్రాహీమ్ లతీఫ్ ఇక్కడ చెప్పారు.

జాగ్వార్ విమానాలు కొట్టేళ

ఆచార్య రంగా విజ్ఞప్తి

పొగాకు వ్యాపారం జాతీయం చేయాలి

[స్వకీయ విశేషం]

ఒంగోలు, డిసెంబరు 18 : పొగాకు వాణిజ్యం జాతీయం చేయాలని పార్లమెంటు సభ్యులు ఆచార్య ఎన్. జి. రంగా డిమాండు చేశారు. తమ సహచరులు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని విశ్వాసం వ్యక్తం చేశారు.

రైతులు రోజు రోజుకీ పెంచిన పంటలను నిట్టనిలువు ధరలకు అమ్ముకోవలసి వస్తోందని, ఇలా తరచుగా చెప్పుకోవడానికి బదులు సంఘం చేసికట్టుగా పని చేస్తే యీ చిక్కులు తీర్చుకోగలమన్నారు. గ్రామాల ప్రాంతాలలోని చేరువైన దారులకు అభ్యంతరం లేని పట్టణ ప్రాంతాలలోనివారికి అభ్యంతరం ప్రతిపాదనకి చాలా వ్యత్యాసం ఉందని కూడా అయన నివేదించారు.

40 సంవత్సరాల క్రితం నేను రైతు సంఘాలు ప్రారంభించాను. రైతుసంఘాలు లుప్తమై కమ్యూనిస్టు పార్టీలో అంతర్భాగ మయ్యాయి.

పొలిట్బ్యూరోలను రాజనారాయణ వర్గం కైవశం చేసుకుంది. అని శ్రీ రంగా చెప్పారు.

భారతదేశంలో అఖిలపక్ష ప్రభుత్వం ఏర్పాటు కావాలి. అదే దేశానికి తగినది. కుల తత్త్వం పెరిగిపోతున్నది. దానిని అరికట్టాలి. రస్సో విధానపు లేదు ప్రభుత్వం యుగోస్లావియా పద్ధతి కార్మికయాజమాన్యం ఫ్యాక్టరీలలో ఉండాలని ఇందుపల్ల సామాన్యులకు మేలు చేకూరుతుంది అని పొగాకురైతుల సదస్సులో ప్రసంగిస్తూ ఆచార్య రంగా సూచించారు.

శ్రీ మొరార్జీదేశాయ్ శ్రీ చరణ్‌సింగ్ తోడ్పాటుతో ప్రధాని అయారు. తరువాత శ్రీ చరణ్‌సింగ్‌ను మంత్రి పదవినుంచి తొలగించారు.

నేను మంత్రి కావాలని ఎన్నడు అభిలషించ లేదు. రైతులు కూడా నాకు మద్దతుగా పూర్తి సహకారం యివ్వడంలేదు. శ్రీమతి ఇందిరాగాంధి వంటి వారితో రైతులను గూర్చి వాదించినప్పుడు కూడా రైతులు పూర్తి తోడ్పాటు యివ్వలేదు. మూడుసార్లు ఎన్నికలలో వోడిపోయాను. అని తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

ఇప్పుడయినా రైతులు వ్యవసాయకూలీలు పరస్పరం కలుసుకుని ఉండవలసింది గా విజ్ఞప్తి చేశారు. దాదాపు ఇందిరాగాంధిని బలపరుస్తున్నామన్నారు.

మార్కెటింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. సీతారామయ్యనాయుడు అధ్యక్షత వహించారు.

రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ప్రసంగిస్తూ ఆచార్య ఎన్. జి. రంగా తన జీవితాన్ని రైతుల కోసం అంకితం చేసిన వ్యక్తి అని అన్నారు. పొగాకు రైతుల సమస్య పరిష్కారానికి ప్రస్తుత ప్రభుత్వం శక్తి మేరకు కృషి చేస్తుందని పొగాకు బోర్డుకు ఎక్కువ అధికారాలు యివ్వాలని శ్రీ జనార్దనరెడ్డి చెప్పారు.

వెరకు ప్రస్తుత ధ్యాయంకు కేంద్ర ప్రభుత్వం కనీసధర నిర్ణయించినా పొగాకు విషయంలో ఏలాంటి నిర్ణయం చేయలేదు. రైతుల చేతే వారి సమస్యలు పరిశీలించాలి.

పొగాకులో సంబంధించి గల పరిశ్రమలు నెలకొల్పాలి. అలా చేస్తే యితర దేశాల చదువు ధర్మాంపై మనం ఆధారపడి ఉండం అని మంత్రి అన్నారు.

వ్యవసాయ శాఖమంత్రి శ్రీ యడ్లపాటి వెంకట్రావు ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం లక్షన్నర టన్నుల పొగాకు పండగలదని ఆశిస్తున్నట్టు చెప్పారు.

గత సంవత్సరం కారుకు 48 వేల టన్నుల పొగాకు రైతులలోను, ఎన్. పి. టి. లోను ఉంది. రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ పొగాకు మార్కెట్‌కు ప్రభుత్వం కృషి చేస్తుంది. చిన్న రైతులకు రిజర్వుబ్యాంకు నుంచి పరపతి సౌకర్యం సమకూర్చడానికి ప్రయత్నిస్తామన్నారు.

ధ్యాయంకు క్వింటాల్‌కు కనీసధర రు120గా ఉండాలన్నారు.

అధికారంలో లేకపోయినా ప్రజలు ఆచార్య రంగాను గౌరవిస్తున్నారని మధ్యతరగతి ఇరిగేషను మంత్రి శ్రీ కె. వోబులరెడ్డి అన్నారు. దక్షిణాదిన రంగా రైతు నాయకుడన్నారు.

ఆచార్య రంగాకు శ్రీ వోబులరెడ్డి నూతన వస్త్రాలు యిచ్చి సత్కరించారు. ఈ వస్త్రాలను వెనుకబడిన వర్గాల కాంగ్రెసు అందచేసింది.

శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు స్వాగతం చెప్పారు. శ్రీ రావూరి చెంచురామయ్య, శ్రీ వి. సి. కేశవరావు ప్రసంగించారు.

పొగాకు సమస్యలు అనే ఇంగ్లీషు, తెలుగు పుస్తకాలు ఆవిష్కరించారు.

శాసనసభ్యుడు పూలా సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో పొగాకు నిలువల కొనుగోలుకు రిజర్వు బ్యాంకు పొగాకు బోర్డుకు 50 కోట్ల రూపాయలు యివ్వాలని తీర్మానించారు. రైతులనుంచి ఎన్. టి. సి. పొగాకు బోర్డు పొగాకు కొనుగోలు చేయాలని కోరారు.

ప్రకాశం జిల్లాలో సిగరెట్ల పరిశ్రమ నెలకొల్పాలని కూడా తీర్మానించారు.

—:o:—

పాలిటెక్నిక్ విద్యార్థులకు మంత్రి హయగ్రీవాచారి హెచ్చరిక

కాకినాడ, డిసెంబరు 18 : పాలిటెక్నిక్ సంస్థల విద్యార్థులు సమ్మె చేస్తున్నారు. సమ్మెచేస్తున్న వారు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే ప్రభుత్వం చూరుకోదని, లొంగిపోదని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి హెచ్చరించారు.

నిన్న ఇక్కడ స్త్రీలప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయ సమ్మతం కాని కోర్కెల సమ్మె చేస్తామని బెదరించడం రాజకీయ ఉద్దేశాలతో కూడిన చర్యఅని, విద్యార్థులు తరగతులకు హాజరయిటట్టు సిబ్బంది చూడాలని, విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడానికి ప్రయత్నింపబడుతున్నదని అన్నారు.

ఈ సమావేశానికి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. మూర్తి అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. రామచంద్ర మూర్తి మాట్లాడుతూ మంత్రికి స్వాగతం చెప్పారు. సాంకేతిక విద్యలో ప్రముఖులైన వారిని లక్ష్యంచేసి 'రాకినాడ ఛాప్టర్ ఆఫ్ పాలిటెక్నిక్స్' ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నదని తెలియచేశారు. ఇంజనీరింగ్ కాలేజి అధ్యాపకులకు ఇస్తున్నట్లుగా, పాలిటెక్నిక్ అధ్యాపకులకు కూడా యు. జి. సి. స్కేళ్లు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ హయగ్రీవాచారి మాట్లాడుతూ, మన దేశంలో బలహీనవర్గాలకు, పేదలకు ప్రయోజనం కలిగించే విధంగా సాంకేతిక పరిశోధనలు జరగాలని అన్నారు.

మన రాష్ట్రం పారిశ్రామికంగా పురోగమించేందుకు ప్రతి జిల్లాలోను పరిశ్రమలు అధిక సంఖ్యలో నెలకొల్పాలని కోరారు. కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. రాములు వందన సమర్పణ చేశారు.

కనబడుటలేదు

టెల్లనర్సు, కాకినిక్కరులో వెళ్ళిన 11 సం॥ ఎన్.వి.ఎన్. ప్రసాదు అను అబ్బాయి 4—12—78 సోమవారం సాయంత్రము నుండి కనబడుటలేదు. పరిశీలనయినా తెలిపినా— లేక మాకు అప్పగించినా తగినంత బహుమానము యివ్వబడును.

ప్రసాదూ! నీకోసము అమ్మ, జేజి, అత్త అందరూ ఏడ్చుచున్నారు. ఎక్కడ వున్నా వెంటనే రావలెను. లేదా జాబు వ్రాసి నీ అడ్రసు తెలిపేది. భయపడవద్దు.

ఎన్. వాగరాజ (తండ్రి)
41/21 ఎ, కొత్తపేట,
కర్నూలు.

వి. నాన్న,
వి. చిరంజీవరావు బజారు, కర్నూలు.

శ్రద్ధాంజలి



స్వరాజ్యోద్యమశీలిగా, సహకారోద్యమ కార్యకర్తగా, సహకారోద్యమ ఆరంభదశలో గుంటూరు జిల్లా సహకారబ్యాంకు గౌ. కార్యదర్శిగా, సుదీర్ఘకాలం తెనాలి తాలూకా హైస్కూలు ఆదర్శోపాధ్యాయులుగా నిరాడంబర నిర్మాణాత్మక జీవనానికి మారుపేరుగా, దైర్యంగా 94 ఏండ్ల నిండుజీవితాన్ని గడిపి, ప్రశాంతంగా కాలధర్మమందిన శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణ గారికి శ్రద్ధాంజలి.

— కుటుంబ సభ్యులు.

జననం: 29-10-1885
మరణం: 8-12-1978

రుణం

వ్యాపారాభివృద్ధికోసం, ఆకర్షణీయమైన షరతులపై భవనములు, వ్యాపారము షాపులు, భూములు, ధియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు, మొదలైనవాని హామీపై రు. 20 000ల వరకు ఆర్థిక సహాయం అభించును. వ్రాయండి లేదా సంప్రదించండి.

Supreme Corporation (Bankers)

F 15, Everest, 7th Floor, Near Famous Cine Laboratory, Tardeo Road, BOMBAY.400 034 Phone: 395126

FIRST DRAW OF
SRI DEVI GROUP
ON 31ST DEC. 1978
AT HYDERABAD
RUSH NOW !

Contact/write for free Application Forms literature - to your nearest branch of
GUJARAT SAVINGS
Regional office
5-1-753 Bank St., Kothi HYDERABAD-1 Tel. 57406
Gandhi Nagar, Kotwari Building, Besant Road, VIJAYAWADA-3 Tel. 72152
Dr. S.N. Sahu Building Rani Hat, CUTTACK-7
H.O. 518, KALBA DEVI ROAD, BOMBAY 400002 Tel. 310605-310533

మా శ్రీ దేవి గ్రూపు మొదటి డ్రా, హైదరాబాద్, గాంధి భవన్ వద్ద 31 డిసెంబరు 1978 సా. 5-30 గంటలకు జరుగును.

17వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం : కొన్ని దృశ్యాలు



మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్న అగ్నిమాపక దళంవారు.

విమానం కాలిపోగా మిగిలిన అవశేషాలు

అరమైలు దూరంలో పడిన విమాన భాగం

విమాన ప్రమాదం : ప్రత్యక్ష సాక్షుల కథనం

హైదరాబాద్, డిసెంబరు 18 : నిన్న ఉదయం మేడ్చంపేట విమానాశ్రయంవద్ద జరిగిన విమాన ప్రమాదంలో సురక్షితంగా బయటపడిన ప్రయాణికులలో పాకిస్తాన్‌కు చెందిన శ్రీ ఎస్. జె. హమీద్ ఒకరు.

విమాన ప్రమాదం గురించి మాట్లాడుతూ అదంతా క్షణాలలో జరిగిపోయింది. మంటలవల్ల తీవ్రమైన గాయాలకు గురయిన డాక్టర్ డి. వి. ఎస్. ఆర్. రావు పరిస్థితి చాలా దారుణంగా అనిపించింది. ఆయన బట్టలకు నిప్పు అంటుకుంది. జుట్టు కూడా తగులబడింది అన్నారు.

మద్రాసునుంచి వస్తున్న ప్రయాణికుడు శ్రీ జాన్ వార్నోస్కి ఒకరు. ఈయన హాంకాంగ్‌వాసి ఈయన కుటుంబంలో యీ విమానంలో ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదానికి గురయిన విమానం నుంచి బయటపడిన వారిలో ఒకాయన చిట్టచివరి వారు విమానం దాదాపు నిటారుగా లేచి నిట్టనిలువుగా ఉందని, ఇంజనులు కదలుతున్నట్టు అనిపించిందని అన్నారు. ఇంజనునుంచి మంటలు రావడం ఆయనకు గోచరించింది. వింత ధ్వనులు వినిపించాయి. విమానం కిందకుదిగి చక్రాలపై భూమికి చేరింది అని అన్నారు.

మద్రాసునుంచి ప్రయాణం సాగిస్తున్న మరొక ప్రయాణికుడు శ్రీ ఎస్. ఎం. భోలా మాట్లాడుతూ చిక్కుపడిపోయిన ప్రయాణికుల గురించి విమానాశ్రయం సిబ్బంది పట్టించుకోలేదన్నారు. అయితే విమాన ప్రమాదం జరిగిన ప్రాంతంలోని ప్రజలు చాలా దయు చూపారని, చెట్టపొదల వాడుకోవిచ్చారని, తమ వాహనాలను వినియోగించుకోనిచ్చారని చెప్పారు. అత్యవసర పరిస్థితిలో ప్రయాణికులు ఏమి చేయవలసింది విమాన సిబ్బందిలోని వారు ఎవ్వరూ చెప్పలేదని కూడా అన్నారు.

ఐ. సి. ఆర్. ఐ. ఎస్. ఎ. టి. పరిస్థితులకు హోదరవడానికి వచ్చిన డాక్టర్ ఎస్. వి. సుందరం మాట్లాడుతూ అత్యవసర పరిస్థితిలో ఏమి చేయవలసింది విమానంలో ప్రయాణికులకు సిబ్బంది ఎవరు ఏమి చెప్పలేదన్నారు. తలుపు తెరుచుకుని బయటపడడానికి ప్రయాణికులు ఎంతో బద్ధకపడుచుంటే వచ్చినదన్నారు. రాయి విమానాశ్రయంకు సమీపాన వచ్చినని విమానాశ్రయం సిబ్బంది ఏలాంటి సహాయం చేయలేదని అన్నారు.

విమాన ప్రమాదంలో గాయపడిన ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చుకున్నామని గాంధి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వైకుంఠరావు చెప్పారు. మిగిలినవారికి చికిత్స చేసి పంపేశామన్నారు.

డాక్టరు డి. ఎస్. ఆర్. రావు మిసిరోసారిటోనా అనుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

డాక్టరు రావుకు మంటలవల్ల తీవ్ర గాయాలయాయని ఆయన పరిస్థితి మెరుగుగా ఉన్నదని ఆసుపత్రి సూపరింటెండెంట్ చెప్పారు. ఢిల్లీలో డాక్టరు రావు కుటుంబ సభ్యులకు విమాన ప్రమాదం విషయం తెలియచేశారు.

ఎయిర్ హోస్టెస్ మిస్ రోసారియోకి తలపై గాయాలయాయి. ఆమె కోలుకుంటున్నదని తెలుస్తున్నది.

ప్రమాదం జరిగిన తరువాత దిగ్గరలో రోడ్డుమీద వెడుతున్నకారును ఆపి పౌర విమానయాన మంత్రి డాక్టరు పుల్లారెడ్డిని ఆ కారులో ఎక్కించి పంపించామని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ ఎం. వి. నారాయణ రావు చెప్పారు.

తాను—తమతోటి ప్రయాణికులు విమాన ప్రమాదం నుంచి దైవికంగా తప్పుకుని బయటపడ్డామని ఇంటికి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి అన్నారు. గాయపడినవారి పట్ల సానుభూతిని వ్యక్తపరచారు.

డా. చెన్నారెడ్డి సందేశం

ప్రమాదంలో గాయపడినవారికి మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ఒక సందేశంలో సానుభూతిని తెలియచేస్తూ రాష్ట్ర ప్రజలకు చిరకాల సేవ చేయడానికి భగవంతుడు తనను రక్షించాడని అన్నారు. ప్రమాదం గురించి తెలియగానే తన క్షేమం గురించి అనేకమంది, దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి పరామర్శలు వచ్చాయని వారందరికి కృతజ్ఞుడనని అన్నారు.

విమాన ప్రమాదంనుంచి బయటపడి ఇంటికి చేరిన ఒక అధికారి తమను చూడ వచ్చిన వారితో మాట్లాడుతూ మృత్యు ముఖంనుంచి తప్పుకుని బయటపడ్డామన్నారు.

ఆయనకు వీడ్కోలు చెప్పడానికి విమానాశ్రయానికి అయన ధర్మపత్ని వచ్చింది. విమానం బయలుదేరడం మంటలు రావడం విమానం పూర్తిగా దగ్ధం అవడం చూచింది.

విమాన ప్రమాదం విధ్వంసక చర్య అన్న విషయం ఎం. డి. వీ. మార్షల్ పి. సి. లాల్ ధృవీకరించలేదు ప్రోసిపుచ్చను లేదు.

పౌర విమానయాన డైరెక్టరు జనరల్ (కల్పాలియా ప్రమాదం విషయమై దర్యాప్తు జరుపవలసిందిగా ఆదేశించారు.

అందువిమిత్తం భద్రతకు సంబంధించిన డైరెక్టర్ శ్రీ వి. చెల్లప్ప నేటి ఉదయం యిక్కడకు ఢిల్లీనుంచి విమానంలో వస్తున్నారు.

చిక్కుపడిపోయిన ప్రయాణికులను వేరే విమానాలలో వారివారి గమ్యస్థానాలకు పంపారు.

విమానాశ్రయంలో విమానాల రాకపోకలు అరుగంటల ఆలస్యం అవుచేశారు. రన్‌వేను శుభ్రం చేసిన తరువాత సాయంత్రం రాకపోకల పునరుద్ధరించారు.

మద్రాసునుంచి విమానం ఉదయం దిగవలసి ఉంటుంది. అంటే విమానాశ్రయ ప్రాంతంలో పొగమంచు కనపడనందున విమానం తిరిగి మద్రాసు వెళ్ళవచ్చని. తిరిగి హైదరాబాద్ వచ్చి 10.31 గంటలకు బయలు దేరిందని ఎయిర్ చీఫ్ మార్షల్ లాల్ చెప్పారు. విమానం 30 అడుగుల ఎత్తుకు లేచిందో లేదో యింజనులో మంటలు వచ్చాయని విమానం వేగంకూలిందని అన్నారు.

విమానం బ్లాకు బాక్సు దొరికింది.

చిక్కుపడిన ప్రయాణికుల విషయంలో ఎయిర్‌లైన్సు అధికారుల పట్టించుకోవడంలేదు శ్రీ లాల్ వివరం వ్యక్తపరచారు. అయితే ఆ సమయంలో గాయపడిన వారిని ఆసుపత్రికి పంపడం తక్షణ కర్తవ్యంగా ఉన్నదన్నారు. చిక్కుపడిన వారిని తరువాత వారివారి గమ్యస్థానాలకు చేర్చారు.

ప్రమాదానికి గురయిన విమానంలో ఆరుగురు విమాన సిబ్బంది ఉన్నారు. క్యాప్టెన్ జె. తోడ్ [ఇండియన్ ఎయిర్‌లైన్స్ సబర్బన్ రీజియన్ రీజనల్ డైరెక్టర్] విమానం నడుపుటన్నారు క్యాప్టెన్ రామమోహన్ కాక్‌పిట్‌లో ఉన్నారు.

—:o:—

సత్తెనపల్లిలో చోరీ : నేరస్థులకు జైలుశిక్షలు

సత్తెనపల్లి, డిసెంబరు 18 : సత్తెనపల్లిలో. సత్తెనపల్లి, గాయపురస్తుడు షేక్‌సైదా అనునతను, రెండువేల రూపాయలు విలువగలిగిన సైకిళ్ళను దొంగలించినందులకు, నాగపురం గ్రామం కాపురస్తుడు షేకు బుజిసాహెబ్ రు. 2-0 లు విలువగల బంగారుకాశీకాయల గొలుసును దొంగతనమాడినందుకు స్థానిక సబ్‌జడ్జి శ్రీ రంగనాథ కేసుపెట్టగా, సత్తెనపల్లి జుడిషియల్ సెకండ్‌క్లాసు మేజిస్ట్రేటు, శ్రీ యం. నారాయణగారు, ఒక్కొక్కరికి సంవత్సరము చొప్పున, కఠిన శిక్ష విధించారు. పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వి. రాధాకృష్ణ మూర్తిగారు కేసు నడిపించారు. [స్వ. వి.]

భారత్‌కు మరో మూడు రజత పతకాలు

బాకూ, డిసెంబరు 18 : ఇక్కడ జరుగుతున్న ఆసియన్ క్రీడోత్సవాలలో నిన్న స్త్రీల లాంగ్‌జంప్‌లో భారతకు చెందిన ఏంజెల్ మేరీ జోసెఫ్ రజత పతకం పొందారు. పురుషుల 5000మీటర్లలో భారత్‌కు చెందిన బ్యాసేశ్వర్ రజత పతకం పొందాడు.

400 మీటర్ల హర్డిల్స్‌లో వెంబార్ సింగ్ అయిదవస్థానాన్ని పొందాడు.

మారథాన్ రేసులో భారతకు చెందిన దేవనాథసింగ్ ఏడవస్థానం, సర్దార్‌సింగ్ 8వ స్థానం పొందారు.

వివిధ పోటీల ఫలితాలు : 100 మీటర్లు: 1. జూరాపాన్ థాయ్‌లాండ్. 2. జ్జాన్ తెఖిదన్ భరత్. 3. సుహానాగు దక్షిణ కొరియా.

3వేల మీటర్ల స్టీప్‌ఛేజ్: 1 మసినారి షింటకు జపాన్ 2 గోపాల్‌సింగ్ భరత్. హిటోషిఇలాబాచి జపాన్ హామరీత్రో 1. షిగిహోహోమురాపుషి జపాన్. 2. యోజికిటాన్ జపాన్. 3. బిషోమింగ్ చైనా.

400 మీటర్ల హర్డిల్స్: 1. హసన్‌ఇబ్రహీం ఇరాక్. 2. తకాషివాగ్ జపాన్. 3. రాబిన్ ఫ్రెనల్ ఇరాక్.

స్త్రీలు :

400 మీటర్లు : 1. వోక్‌కాపసాక్ (పపుసియా), 2. కెలాండగాసవా (జపాన్), 3. కన్‌రిన్‌చాంగ్ (చైనా).

3 వేల మీటర్లు : 1. జిన్‌ఆన్‌జన్(ఉత్తర కొరియా), 2. లుహాంగ్‌హైయాంగ్[చైనా], 3. యాంగ్‌ఎన్‌యింగ్ [చైనా].

లాంగ్‌జంప్ : 1. యుసెపులా [చైనా], 2. ఏంజల్ మేరీ,జోసెఫ్ [భారత్], 3. నలి అచేరా [జపాన్].

షాట్‌పుట్ : 1. షెనారిదాన్ [చైనా], 2. లుచెంగ్ [చైనా], 3. కదోకోహయాబి [జపాన్].

ఫుట్‌బాల్‌లో భారత్‌పై కువైట్ గెలుపు

ఫుట్‌బాల్ పోటీలో రెండవ రవుండులో కువైట్, భారత్‌ను 6—1 స్కోరుతో వోడించింది. అట 'ప్రథమార్థం ముగిసే వేళకు కువైట్ 4—1 స్కోరు అధిక్యతతో వున్నది.

సైక్లింగ్‌లో భారత్‌కు 6వ స్థానం

భారత్‌కు చెందిన నలుగురు సభ్యులు గల సైక్లింగ్ జట్టు 4 వేల మీటర్ల పోటీలో 6వ స్థానం పొందింది.

దక్షిణ కొరియా ఈ పోటీలో ప్రథమ స్థానం పొందింది.

వాలీబాల్‌లో పాకిస్తాన్‌పై భారత్ గెలుపు

పురుషుల వాలీబాల్ పోటీలో భారత జట్టు పాకిస్తాన్‌ను 15—0, 15—7 15—8 స్కోరులో వోడించింది.

దక్షిణ కొరియా, కువైట్‌ను 15—2, 15—4, 15—4 స్కోరులో వోడించింది. చైనా ఇరాక్‌ను 15—2, 16—14, 15—2 స్కోరులో వోడించింది. బంగ్లాదేశ్ ఆరబ్ ఎమిరేట్స్‌ను 16—6, 15—8 16—14 స్కోరులో వోడించింది.

వాటర్ పోలోలో చైనాకు స్వర్ణ పతకం

వాటర్ పోలోలో నిన్న చైనా జట్టు జపాన్‌ను 11—1 స్కోరులో వోడించి స్వర్ణపతకం పొందినది.

పతకాల వివరాలు

నిన్నటి వరకు జరిగిన ఆసియన్ పోటీలలో ఆయా దేశాలకు లభించిన పతకాల వివరాలు.

	స్వర్ణ	రజత	కాంస్య
జపాన్	61	51	37
చైనా	40	30	34
ఉత్తరకొరియా	13	10	11
దక్షిణకొరియా	9	17	37
థాయ్‌లాండ్	8	8	13
భారత్	7	8	2
ఫిలిప్పీన్స్	4	3	6
ఇండోనేసియా	2	4	11
ఇరాక్	2	7	4
సింగపూర్	2	4	4
మలేసియా	2	1	1
పాకిస్తాన్	1	2	5
మంగోలియా	1	3	2
లెబనాన్	0	1	0
సిరియా	1	0	0
బర్మా	0	2	2
హాంకాంగ్	0	1	2

పటమటలో బోబో పోటీలు

విజయవాడ, డిసెంబరు 18 : ఆంధ్ర అంతర్జిల్లా బోబో చాంపియన్ షిప్ పోటీలు ఈనెల 14, 15 తేదీలలో పటమట జడ్ ఏ పెచ్ స్కూలులో జరిగాయి. పటమట సర్పంచ్ శ్రీ కామినేని నాగభూషణం పతకాలిష్కరణ చేశారు. ఉపసర్పంచ్ శ్రీ చెన్నుపాటి భాస్కరరావు బోబో సంఘం పతకాన్ని ఆవిష్కరించారు. పోటీల పతకాన్ని శ్రీ పల్లాటి పాపయ్యరావు ఆవిష్కరించారు. చెన్నుపాటి విద్య పోటీలకు ప్రారంభోత్సవం చేశారు.

పురుషుల పోటీలో ఏకాభజిల్లా, స్త్రీల పోటీలో కృష్ణాజిల్లా విజయం సాధించాయి. శ్రీమతి చెన్నుపాటి విద్యఒపహుమతులు అందజేశారు. గౌరవ కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్బారావు నివేదిక చదివారు. నిర్వాహక కార్యదర్శి శ్రీ కె. పి. బ్రహ్మయ్య వందన సమర్పణ చేశారు.

ఈనెల 26 నుంచి 30 వరకు మహారాష్ట్రలోని లుక్ మ్యూ జరిగే జాతీయభో—భో చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనే ఆంధ్ర బృందాలు ఈ క్రింది వారిని ఎంపిక చేశారు.

పురుషులజట్టు: ఎం. మురళీ కృష్ణ వి.వి. రమణమూర్తి, టి. భాస్కరరావు వి. గౌరీ శంకర్ నివాస్, కృష్ణ ఎం. ఆర్.పి.ఎస్. చటర్జీ జి. మధుసూధన్‌రావు ఎన్. కేసగిరి రావు బి. సాంబశివరావు పి. ఆర్. కిశోర్ ఎం. రాజేంద్ర ప్రసాద్ ఎం. సురేష్‌కుమార్ స్టాండ్‌బైలు — జి.వెంకటేశ్వరరావు ఎం. శ్రీనివాసరావు పి. వెంకటేశ్వరులు.

స్త్రీల జట్టు :

పి. పద్మ, టి. మంగతాయారు, ఎన్. విజయలక్ష్మి, సి. కృష్ణకుమారి, కె. రుక్మిణి రాణి, పి. ఆండాల్లు, ఎన్. రహిమున్నీసా టి. ఉషారాణి, జి. ఫణిరాణి, టి. హైమావతి వి. వి. శుస్టర్ రాణి.

—:o:—

శ్రీమతి గాంధీపై చర్య ప్రజల తీర్పుకు విరుద్ధం : సరోజినీ పుల్లారెడ్డి విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 18 : శ్రీమతి ఇందిరాగాంధిని లోక్‌సభనుండి బహిష్కరించాలన్న తీర్మానం చిక్కమగుళూరు ప్రజల తీర్పును రద్దుచేసే ప్రయత్నమని కాంగ్రెసు (ఐ) శాసనసభ్యురాలు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి అన్నారు.

దక్షిణాదిన రెండు రాష్ట్రాలలో ప్రజలు కాంగ్రెసు (ఐ)కి వోటుచేసి గెలిపించారని, ఇటీవల శ్రీమతి గాంధి లోక్‌సభకు ఎన్నికయ్యారని ఆమె అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధిని చిక్కమగుళూరు ఉపఎన్నికలో వోడించలేక, సభహక్కుల ఉల్లంఘనసమిషతో ఆమెను బహిష్కరించాలని జనతా ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆమె అన్నారు. దీనిని దక్షిణాది ప్రజలు తమకు అవమానంగా భావిస్తారని ఆమె అన్నారు.

జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జనతా పార్టీనాయకులు అనాలోచితంగా కాక వివేకవంతంగా వ్యవహరించాలని ఆమె అన్నారు.

స్వామియే శరణం అయ్యప్ప !
ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా
20—12—78 బుధవారం
అయ్యప్ప స్వామి వారి
పూజా మహోత్సవములు గుంటూరు, సంపత్‌నగర్‌లో క్రెస్ వక్కపొడి వారి నూతన ఫ్యాక్టరీలో జరుగును.

కార్యక్రమములు : ఉదయం 4—30 గం. లకు గణపతి హోమము, 5—30 గం.కు స్వామివారి సుప్రభాతం, 7—30 గం.కు శ్రీ అయ్యప్ప ప్రతిష్ఠ, మధ్యాహ్నం 3—00 గం.కు పూలేగిడు లాలాపేట శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానమునుండి, సాయంత్రము 4—00గం.కు దీపారాధన, భజన కార్యక్రమములు, రాత్రి 8—00 గం.కు ఉప:శ్రీ గారి పురియు పండూరి సుబ్బారావుగార్ల ఉపన్యాసములు [అకాశవాణి] 9—00 గం. కు కేరళ శ్రీ కె. పి. కృష్ణపిల్లై వారు చేరి వారి బృందంచే డక్కు పాట, 12—30గం.కు శ్రీ అయ్యప్పస్వామి వారి జననము పంచవాయిద్యములు, నాదస్వరం, తాండవం, తెల్లవారుజామున 3—00గం.కు మంగళహారతి శ్రీ శ్రీ శ్రీ.

భక్తులందరును శ్రీ స్వామివారి దర్శనము చేసి, స్వామివారి తీర్థప్రసాదములు స్వీకరించి ప్రార్థన.

ముఖ్య గమనిక : మాల ధరించిన శ్రీ అయ్యప్పస్వాములకు భోజన ఫలహారములు ఏర్పాటు చేయబడ్డాయి.





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.